

# మనం

చిత్తూరు | తిరుపతి

బుధవారం 2, జూలై 2025

4 పేజీలు








## కూటమి ప్రభుత్వం ఏడాది సుపరిపాలనను

# ఇంటింటికి వెళ్లి వివరిద్దాం..!



**ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద రావు పిలుపు**

చిత్తూరు,జూలై01,మనం న్యూస్) : కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో అందించిన సుపరిపాలనను ఇంటింటికి వెళ్లి వివరిద్దామని.. "సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటికి మీ ఎమ్మెల్యే" కార్యక్రమాన్ని చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో విజయవంతంగా నిర్వహించాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అధ్యక్షతన చిత్తూరు నియోజకవర్గం తెదేపా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించగా.. పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ల ప్రసాదరావు, చిత్తూరు పార్లమెంట్ తెదేపా అధ్యక్షులు సీఆర్ రాజన్, నియోజకవర్గ పరిశీలకులు సునీల్ కుమార్, రాంప్రసాద్ రెడ్డి, శ్రీధర్ వర్మ, గిరి నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్రంలో గత వైకాపా పాలనలో జరిగిన నష్టాన్ని పూడుస్తూ.. మొదటి ఏడాదిలోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి, కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. మొదటి ఏడాదిలోనే ప్రజలు గుర్తించదగిన స్థాయిలో అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టించామన్నారు. ఈ విజయాలను ప్రజల ఇంటి వద్దకే వెళ్లి చెప్పాల్సిన అవసరం, బాధ్యత ప్రతి తెలుగుదేశం కార్యకర్తపైన, నాయకుల పైన ఉందన్నారు.

ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద రావు మాట్లాడుతూ... రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఏ ప్రభుత్వం చేయలేని పనులను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో చేపట్టడం శుభపరిణామం అన్నారు. పేదలు లేని సమాజ స్థాపనే మా ప్రభుత్వ లక్ష్యమని, ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధి కోసం సంస్కరణలకు శ్రీకారం చుట్టి ఏడాదిలోనే అద్భుతమైన వృద్ధిరేటును సాధించడం సీఎం చంద్రబాబు నాయుడు సుపరిపాలనకు నిదర్శనమన్నారు. బుధవారం నుంచి చేపట్టనున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటరీ తెదేపా అధ్యక్షులు సిఆర్ రాజన్, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్, వి. సురేంద్ర కుమార్, చంద్ర ప్రకాష్, కాజూర్ బాలాజీ, కోదండ యాదవ్, నియోజకవర్గంలోని క్లస్టర్, మండల, డివిజన్ ఇన్చార్జులు, కమిటీల సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పొన్నాలమ్మకు పొంగళ్ళు



శ్రీకాళహస్తి జూలై 1 మనం న్యూస్: పట్టణంలోని పానగల్ సమీపంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ పొన్నాలమ్మ కు మంగళవారం పెంకలపాడు గ్రామస్తులు , పొంగళ్ళు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు పెంకులపాడు గ్రామంలో ఉదయం నుంచి మహిళలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఉండి పొన్నాలమ్మకు పొంగళ్ల పెట్టేందుకు ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మవారికి పొంగళ్ళు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు.

# వైద్య సేవా పటిష్టంగా అమలు!






**వైద్యులు సేవ దృక్పథంతో సేవలు అందించాలి**

**సంతృప్తి స్థాయిలో ఎన్టీఆర్ వైద్య సేవలు అందించాలి**

**జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**

తిరుపతి కలెక్టరేట్, జూలై 01 (మనం న్యూస్) జిల్లాలో డా. ఎన్టీఆర్ వైద్య సేవా పథకాన్ని పటిష్టంగా అమలు చేసి, రోగులకు సంతృప్తి స్థాయిలో ఎన్టీఆర్ వైద్య సేవలు అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ సంబంధిత వైద్యా అధికారులను ఆదేశించారు. మంగళవారం తిరుపతి కలెక్టర్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు డా.ఎన్టీఆర్ వైద్య సేవా పథకం పై జిల్లా డిస్పెనరీ కమిటీ పై సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వము పేదలకు ఉచితంగా చికిత్స కోసం ఎన్టీఆర్ వైద్య సేవ పథకం ప్రవేశపెట్టడం జరిగిందని, జిల్లాలో డా.ఎన్టీఆర్ వైద్య సేవా పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని, వైద్యులు లాభాపేక్ష తో కాకుండా సేవ దృక్పథంతో సేవలు అందించాలని అన్నారు. డా. ఎన్టీఆర్ వైద్య సేవా పథకంలో భాగంగా ఎంపనెల్ చేయబడిన ప్రతి ఆసుపత్రి నిబంధనలు మరియు ట్రస్ట్ సూచించిన విధానాలను కచ్చితంగా పాటించాలి అని అన్నారు. రోగుల నుండి అనధికారకంగా డబ్బులు వసూలు చేసిన వారి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుతుందని తెలిపారు. రక్తపరీక్షలు, సీటీ స్కాన్ లాంటి స్కీమ్‌లో భాగమైన డయాగ్నొస్టిక్ సేవల విషయంలో ఆర్థోపెడిక్ కేసుల్లో రోగులను తప్పుదోవ పట్టించడం, ట్రస్ట్ నిబంధనలకు వ్యతిరేకంగా అదనపు డబ్బులు వసూలు చేయరాదని అన్నారు. రోగుల పట్ల స్నేహపూర్వకంగా ప్రవర్తన, మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ఆసుపత్రులలో రోగుల పట్ల గౌరవంగా వ్యవహరించాలని అన్నారు. రోగులను ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఖచ్చితంగా ఎన్టీఆర్ వైద్య సేవ పథకం గురించి తెలియజేయాలన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవా జిల్లా కోఆర్డినేటర్ మాట్లాడుతూ.. రోడ్ ట్రాఫిక్ యాక్సిడెంట్ (ఆర్టిఏ) కేసులలో వైద్యం నిరాకరణ %-% స్కీమ్‌కు అర్హత ఉన్నప్పటికీ వైద్యం నిరాకరిస్తున్న సంఘటనలను పరిష్కరించాల్సిన అవసరం చాలా ఉందని అన్నారు. కియోస్క్ తిరిగి నిర్మాణం (రీ-మోడలింగ్) డా. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ప్రమాణాలకు అనుగుణంగా హాస్పిటల్ కియోస్క్‌లను అప్‌గ్రేడ్ చేయడం, సరైన స్థలంలో ఉండేలా చూసుకోవాలి అని అన్నారు. ఎల్1 బయోమెట్రిక్ మరియు ఐరిస్ పరికరాల కొనుగోలు, లబ్ధిదారుల సక్రమ గుర్తింపును సులభతరం చేయడానికి మరియు పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి అని తెలిపారు. డిశ్చార్జ్ అనంతరం ఔషధాలు, ఫాలోప్ సేవలు ట్రస్ట్ నిబంధనల ప్రకారం డిశ్చార్జ్ అయిన తరువాత కూడా రోగులకు అవసరమైన మందులు మరియు సహాయాన్ని నిర్ధారించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్ రెడ్డి,జిల్లా సమన్వయ అధికారి మరియు జిల్లా మేనేజర్ కె. శివకుమార్, మరియు డా. ఎన్టీఆర్ వైద్య సేవా సిబ్బంది పాల్గొన్నారు. మరియు ఆసుపత్రి యాజమాన్యం పాల్గొన్నారు.



## దక్షతకు మారుపేరు ఏపీ సీఎం చంద్రబాబు

**ఏడాదిలోనే సుపరిపాలనకు తొలి అడుగేసిన కూటమి ప్రభుత్వం**

**అందుకే మాది మించి ప్రభుత్వం....**

**పింఛన్ల పంపిణీ పంపిణీ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

చిత్తూరు : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దక్షతతోనే ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం సూపరిపాలనకు తొలి అడుగేసిందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ కొనియాడారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చేరువచేసి, ప్రశంస లందుకుంటోందని వారు తెలిపారు. అందుకే మాది ప్రజల మెచ్చిన మంచి ప్రభుత్వమన్నారు.మంగళవారం చిత్తూరులోనిసి యం కె రోడ్డు, కె.ఆర్.పల్లిలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్.. పాల్గొన్నారు.వృద్దులు, ప్రత్యేక ప్రతిభావంతులు, ఒంటరి మహిళలు, కిడ్నీ బాధితులకు పింఛన్లను పంపిణీ చేశారు. ప్రజా శ్రేయస్సే పరమావధిగా పని చేస్తున్న కూటమి ప్రభుత్వం.., ప్రజలకు అండగా నిలుస్తుందని భరోసానిచ్చారు.అనంతరం ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే గురజాల మాట్లాడుతూ.... రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఏ ప్రభుత్వం చేయలేని పనులను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు సంయుక్త ఆధ్వర్యంలో కొనసాగడం శుభపరిణామం అన్నారు. పేదలు లేని సమాజ స్థాపనే మా ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆంధ్రప్రదేశ్ సర్వతో ముఖాభివృద్ధి కోసం సంస్కరణలకు శ్రీకారం చుట్టి..,,ఏడాదిలోనే అద్భుతమైన వృద్ధిని వృద్ధిరేటును సాధించడం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పరిపాలన దక్షత, చిత్తశుద్ధికి నిదర్శనం అని కొనియాడారు.

## ప్రజల ఆరోగ్య నిమిత్తమై టాటా గ్రూప్ ఏర్పాటు చేసిన డిజిటల్ సర్వ సిస్టం యొక్క పనితీరును పరిశీలిస్తున్న



కుప్పం జూలై 1 మనం న్యూస్: కుప్పం నియోజకవర్గం నందు ప్రత్యేకంగా ప్రజల ఆరోగ్య నిమిత్తమై టాటా గ్రూప్ ఏర్పాటు చేసిన డిజిటల్ నర్వ్ సిస్టం యొక్క పనితీరును స్టేట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ డాక్టర్ కృష్ణ బాబు మంగళవారం కుప్పం ప్రభుత్వ ఆసుపత్రి నందు నందు ఏర్పాటుచేసిన డిజిటల్ సర్వ్ సిస్టం యొక్క పనితీరును ట్రయల్ రన్ కంగుంది పి.హెచ్సి నందు ఎలా పనిచేస్తుందో ప్రత్యక్షంగా పరిశీలించారు. దీని ద్వారా ప్రజలకు ఏ విధంగా వైద్య సౌకర్యాలు క్వాలిటీగా అందుతాయి అనేదానిపై ప్రత్యక్షంగా పరిశీలించారు. కావున ప్రజలందరూ అభ ఐడి క్రియేట్ చేసుకుని ఈ క్వాలిటీ ఆరోగ్య సేవలను ఉచితంగా పొందవలెనని తెలిపారు. దీని ద్వారా దీర్ఘకాలిక వ్యాధులు బిపి ,షుగర్ ,గుండెజబ్బులు, క్యాన్సర్లు ,థైరాయిడ్ లాంటివి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ శ్రీ వీరపాండ్యన్ చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ,స్టేట్ వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ దేవి, డీయెన్సీ ఐటీ మేనేజర్ కమలేష్ స్థానిక డాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.



## జన సురక్ష సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్**

తిరుపతి కలెక్టరేట్, జూలై 01 (మనం న్యూస్) తిరుపతి జిల్లాలో ఈనెల జూలై 1 నుండి సెప్టెంబర్ 30 వరకు భారత ప్రభుత్వం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్థిక సేవల విభాగం వారి ఆదేశానుసారం 3 నెలలు జిల్లాలో గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తిరుపతి జిల్లాలో 774 గ్రామ పంచాయతీలలో గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమం నిర్వహించ నున్నామని, దీని యొక్క ముఖ్య ఉద్దేశం గ్రామ స్థాయి ప్రజలకు కేంద్ర ప్రభుత్వం భీమా పథకాల గురించి అవగాహన కల్పిస్తూ సద్వినియోగం చేసుకునేలా ప్రతి ఒక్కరికి పథకం గురించి వివరిస్తూ లబ్ధి పొందేలా చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలను ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన, ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, పీఎం జెడివైరి- కేవైసీ వంటి మరెన్నో కేంద్ర ప్రభుత్వం బీమా పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించే దిశగా కార్యక్రమం ముందుకు సాగనుందని అన్నారు. ప్రతి ఒక్కరికి అవగాహనతో పాటు అకౌంట్ ఓపెన్ చేయడం ఈ కేవైసీ వంటి ప్రక్రియలను కూడా చేపట్టాలని తెలిపారు. ఇటీవలి కాలంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నందున వారి ఖాతాలకు సంబంధించిన మొబైల్ నెంబర్ కు ఎటువంటి ఓటీపీలు వచ్చిన, ఎవరు కాల్ చేసి ఓటీపీ అడిగినా లింకు పై క్లిక్ చేయమని చెప్పినా చేయవద్దని అందుకు తగిన అవగాహనను లబ్ధిదారులకు కల్పించాలని తెలిపారు. కావున భారత ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సైబర్ కేసులు నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు సంబంధించిన పాంప్లెట్స్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

# వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు

**వైద్యులు దైవంతో సమానం...వైద్య వృత్తి అపూర్వమైనది**






తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి: తిరుపతి, జూలై 01 (మనం న్యూస్) ఆధార్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రఫీ ఆధ్వర్యంలో తిరుపతి రుయా హాస్పిటల్ నందు డాక్టర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుయా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాధా, ఎస్వీ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవి ప్రభు, ట్రాఫిక్ సిఐ సంజీవ్ కుమార్ లతో కలసి తుడా చైర్మన్, టీటీడీ ఎక్స్ అఫీషియో సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు దైవంగా భావించేది ఒక్క డాక్టర్ నేనని గుర్తు చేశారు. దైవం వైద్యుల రూపంలో వచ్చి ప్రజలకు సేవలను అందిస్తున్నారని పేర్కొన్నారు. కుటుంబాన్ని వదిలి పగలు రాత్రి తేడా లేకుండా వృత్తి దైవంగా భావిస్తూ ప్రజల ప్రాణాలను రక్షిస్తున్నది ఒక్క డాక్టర్ మాత్రమే అని కొనియాడారు. ఈ సందర్భంగా రూయ హాస్పిటల్లో 30 ఏళ్ల క్రితం నిర్మించిన సిల్వర్ జూబ్లీ ఆడిటోరియంను ఆధునికరించాలని సూపర్డెంట్ డాక్టర్ రాధా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ని కోరగా వెంటనే ఆయన స్పందిస్తూ త్వరలోనే సిల్వర్ జూబి ఆడిటోరియం ఆధునికరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎస్వీ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవి ప్రభు, రూయ హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ రాధా, ట్రాఫిక్ సిఐ సంజీవ్ కుమార్, రుయా హాస్పిటల్ లోని వివిధ విభాగాల డాక్టర్లను తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఘనంగా సత్కరించారు. అనంతరం వైద్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి ని సత్కరించారు.

# ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పోలీసు అధికారులకు దిశానిర్దేశం

**జిల్లా ఎస్పీ శ్రీ వి.ఎన్. మణికంఠ చందోలు, ఐపీఎస్.**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి శాంతిపురం మండలం పర్యటన సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణకు పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ శ్రీ వి.ఎన్. మణికంఠ చందోలు, ఐపీఎస్. గారు తెలిపారు. ఈ మేరకు ఎస్ఐలు మరియు పై స్థాయి అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ముఖ్యమంత్రివర్యుల పర్యటనలో భాగంగా హెలిప్యాడ్ ప్రాంతం, బహిరంగ సభా ప్రాంగణం, ఇంటింటి పర్యటన జరగనున్న కాలనీలు, టాటా డిజిటల్ నెర్వ్ సెంటర్ ప్రారంభ ప్రాంతం వంటి కీలక ప్రాంతాలలో బందోబస్తు ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ గారు తెలిపారు.

ఈ ప్రాంతాల్లో ప్రజా రక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, విఐపీ మూమెంట్స్ ప్రోటోకాల్ అనుసరణ, పార్కింగ్ మరియు మొదలైన విభాగాల్లో సమన్వయంతో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని ఎస్పీ గారు అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి గారి పర్యటన ప్రశాంతంగా, సమర్థవంతంగా కొనసాగేందుకు ప్రతి ఒక్క పోలీసు తమ బాధ్యతను పూర్తి నిబద్ధతతో నిర్వర్తించాలి" అని పేర్కొన్నారు. అన్ని స్థాయిల అధికారులు తమ ప్రాంతాల్లో ముందస్తు సమీక్షలు నిర్వహించి, అవసరమైన భద్రతా ఏర్పాట్లను పరిశీలించాలని సూచించారు. అనంతరం కాన్వాయ్ సిబ్బందికి మార్గదర్శకాలు చేస్తూ ముఖ్యమంత్రి గారి కాన్వాయ్ విషయంలో అనుసరించాల్సిన ట్రాఫిక్ రూట్, కాన్వాయ్ విధులు తదితర అంశాలపై కాన్వాయ్ అధికారులు మరియు సిబ్బందికి ప్రత్యేకంగా వివరంగా అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అడిషనల్ ఎస్పీ శ్రీ శివానంద కిషోర్, కుప్పం డి.ఎస్పీ శ్రీ పార్థసారథి, జిల్లా బందోబస్తు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# 83వ దినోత్సవాన్ని జరుపుకున్న సీనియర్ పాత్రికేయులు ఇబ్రహీం



పీలేరు జులై 1మనంన్యూస్: పీలేరు పట్టణానికి సంబంధించిన వివిధ దినపత్రికల్లో పనిచేసి జూలై 1న 83వ వసంతం లోకి అడుగు పెడుతున్న సీనియర్ జర్నలిస్ట్ ఇబ్రహీం. 83 సంవత్సరాల వయసులో పత్రికా విలేకరుగాకొనసాగుతూ వార్తలు సేకరించి పత్రికకుపంపుతూ 83 వయసులో కూడా అలుపెరుగనియువకుల్లా ప్రతిరోజు కాలినడకన దినపత్రికను పంపిణీ చేస్తూ ప్రభుత్వ కార్యాలయాలనుండి సమాచారాన్నిసేకరించి ప్రజలకువార్తల రూపంలో ప్రతిరోజు దినపత్రికను అందజేస్తూ నిత్య యువకుల్లాచలాకిగా ఉత్సాహంగా ఉల్లాసంగా సంపూర్ణఆరోగ్యవంతుల్లాగా ఇప్పటికీ కళ్ళజోళ్ళు గాని పంటిసమస్యలుగానీ దరిచేర నీయకుండా ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ యువకులతోపత్రిక రంగంలో పోటీ పడుతూ ఇప్పటికీ తగ్గేదెలా అన్నట్లు వ్యవహరిస్తుంటాడు. ఈ సీనియర్ జర్నలిస్ట్.1955 అప్పట్లో డిగ్రీ పట్టా పొందిన విద్యావంతుడుగా పేరుపొందిన ఇబ్రహీం కొంతకాలం రెవిన్యూ సంస్థలో పని చేసిన అనుభవం. తన సహచరులు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ సక్రమంగా నడవలేని పరిస్థితిలో ఉంటే తను మాత్రం చలాకిగా ప్రతిరోజు కాలినడకనే ప్రయాణం చేస్తుంటాడు. దశాబ్దాలుగా రాజకీయ పార్టీలకు ఇబ్రహీం జిక్రియ అంటే తెలియనివారులేరు రాజకీయాలలోని అన్ని పార్టీలకు సుపరిచితుడు.

కొంతకాలం మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి పిఆర్వోగా కొనసాగిన అనుభవం ఉంది. వైయస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర సమయంలో చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వెంట పాదయాత్ర చేసిన అనుభవం.ఈ వయసులో కూడా పత్రికారంగంపై ప్యాషన్ పెంచుకున్నాడు. తను ప్రాణం ఉన్నంతవరకు పత్రికా రంగంలో కొనసాగతానని అంటుంటాడు.నాటి మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, ఏపీ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావునుండి నల్లారి అమర్నాథ్ రెడ్డి,కిరణ్ కుమార్ రెడ్డి,కిషోర్కుమార్ రెడ్డి, కాంగ్రెస్ఎమ్మెల్యే సైపుల్ల బేగ్, వైసీపీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, అందరికీ వార్తలు రాసిన వ్యక్తిగా సుపరిచితుడు. 47 సంవత్సరాల జర్నలిజంలో అనుభవం 83 సంవత్సరాల వయసులో జర్నలిస్టుగా కొనసాగుతున్న( జిక్రియ) ఇబ్రహీం ఆరోగ్యరహస్యం నడక సమయానికి ఆహారం తీసుకోవడం నిద్ర పోవడంఅని అన్నారు. రాష్ట్రంలో 83 సంవత్సరాల వయసులో విలేఖరిగా కొనసాగుతున్న ఏకైక వ్యక్తి ఇబ్రహీం అని, మంగళవారం జెండామాను వీధి నెహ్రూ బజార్లో భాకరాపేటకు చెందిన మతవల్లి షాజహాన్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచులు సమీయాన సఫీ, హుమయూన్ భాష, పాత్రికేయులు పఠాన్ జాకీర్ నాగరాజా సురేంద్ర జాకీర్ చంద్ర శేఖర్ రాజు, గోపి రామానుజులు సాక్షి రవి, హఫీజుల్లా, ప్రభాకర్, తులసి కృష్ణ ఏఎంసి డైరెక్టర్ జీకే నాయుడు, బుజ్జు, సాహింషా, టి ఎల్ వెంకటేష్, ఖాదరవల్లి తదితరులు పాల్గొన్నారు.

# పీఈఎస్ వైద్య కళాశాలలో జాతీయ వైద్యుల దినోత్సవ వేడుక






కుప్పం జూలై 1 మనం న్యూస్: పీఈఎస్ వైద్య కళాశాల కుప్పం లో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని 1 జూలై 2025 నాడు, కళాశాల ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో వైద్యుల సేవలను స్మరించుకొని, వారి సమర్పణను గౌరవించారు. ముఖ్య అతిథులందరి చేతుల ద్వారా దీపప్రజ్వలనం తో కార్యక్రమం ప్రారంభించారు. డా. హెచ్.ఆర్. కృష్ణారావు, డీన్ మరియు ప్రిన్సిపాల్,, ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్యుల సేవా ప్రాధాన్యతను, వారి త్యాగభరిత జీవనశైలిని మరియు రోగుల సంక్షేమం పట్ల వారి నిబద్ధతను ప్రస్తావించారు. పీఈఎస్ వైద్య కళాశాల వైద్య విద్యా రంగంలో చేసిన సేవలను గురించి వివరించారు"సంస్థ స్థాపితమైనప్పటి నుండి అనేక మంది ఆరోగ్య సంరక్షణ నిపుణులను రూపొందించడంలో కీలక పాత్ర పోషించింది. ఇప్పటివరకు మా సంస్థ నుండి మొత్తం 2,665 అండర్గ్రాడ్యుయేట్ వైద్యులు ఎంబీబీఎస్ మరియు 894 పోస్ట్గ్రాడ్యుయేట్ స్పెషలిస్టులు ఎండి ఎం ఎస్ విజయవంతంగా పట్టభద్రులుగా విడుదలయ్యారు. ఈ పెరుగుతున్న పూర్వ విద్యార్థుల నెట్వర్క్ దేశవ్యాప్తంగా మరియు విదేశాల్లో సమాజానికి అంకితభావంతో సేవలను అందిస్తుంది." అని తెలిపారు. డా. వి.ఎస్.ఎస్.ఆర్. ర్యాలి, వైస్ ప్రిన్సిపాల్ (అకాడెమిక్స్) మరియు డా. సుబ్రమణ్య కె, మెడికల్ సూపరింటెండెంట్, కార్యక్రమంలో ప్రసంగించి వైద్యుల సేవలను గౌరవించారు. కార్పొరేట్ రంగానికి చెందిన శ్రీ గిరిశంకర్, సర్కిల్ హెడ్, డి సి బి బ్యాంక్ మరియు బాలాజీ, జోనల్ హెడ్, ఆదిత్య బిర్లా లు కూడా వైద్య వృత్తి పాత్రను ప్రశంసించారు.

# స్విమ్స్ లో వన వారోత్సవాలు





శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) కమ్యూనిటీ మెడిసిన్ విభాగం వారి ఆధ్వర్యంలో 01.07.2025వ తేదీ మంగళవారం ఉదయం 10, గంటలకు స్విమ్స్ శ్రీ పద్మావతి హాస్పిటల్ ఆవరణ నందు వన మహొత్సవాలలో భాగంగా చెట్లను నాటే కార్యక్రమం నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా? రామ్ గారు తెలియజేశారు. ఈ సందర్భంగా స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా? ఆర్.వి.కుమార్ గారు శ్రీ పద్మావతి హాస్పిటల్ ఆవరణ నందు చెట్లను నాటిన అనంతరం మాట్లాడుతూ. స్విమ్స్ నందు 01.07. 2025వ తేదీ మంగళవారం నుండి 07.07.2025వ తేదీ సోమవారం వరకు జరగే వన మహొత్సవాలలో భాగంగా ఈ రోజు స్విమ్స్ నందు చెట్లను నాటడం జరిగిందని, చెట్లు ఆక్సిజన్ ను ఉత్పత్తి చేయడం, కార్బన్ డయాక్సైడు ను గ్రహించడం మరియు వాయు కాలుష్యాన్ని తగ్గించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయని, ఈ సందర్భంగా ప్రజలు చెట్లను నాటడం ద్వారా మరియు పర్యావరణ పరిరక్షణలో పాల్గొనడం ద్వారా తమ మాతృభూమిని కాపాడుకోవడానికి ప్రయత్నిస్తారు. ముఖ్యంగా ఈ వన మహొత్సవాల ముఖ్య లక్ష్యాలు ప్రజలలో పర్యావరణం మరియు చెట్ల ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడం. ఎక్కువ మొక్కలను నాటడం ద్వారా అడవులను పెంచడం మరియు పచ్చదనాన్ని కాపాడటం, పర్యావరణాన్ని పెంపొందించడం అని, వృక్షో రక్షతి రక్షితః అనేది చెట్లను రక్షించండి. అవి మిమ్మల్ని రక్షిస్తాయని తెలియజేశారు.

ఈ వన మహొత్సవాలను కార్యక్రమాలకు కమ్యూనిటి మెడిసిన్ అసిస్టెంట్ ప్రొ? డా? ఐశ్వర్య గారు ఆర్గనైజర్ గా వ్యవహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్.యం.ఓ డాఎం కోటిరెడ్డి, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాఎం నాగరాజు, కమ్యూనిటీ మెడిసిన్ వైద్యులు డాఎం అంజు అదే. డాఎం సుజిత్. డా? రవి శంకర్, డా? చంద్రశేఖర్, డాఎం విశ్వేశ్వరరావు. డాఎం ప్రత్యూష, డాఎం లలిత్. డాఎం భవాని, ఎడి (పి.ఆర్) వి. రాజశేఖర్, శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల, ఫిజియోథెరపి, నర్సింగ్, అలైడ్ హెల్త్ సైన్సెస్ కళాశాల విద్యార్థినీలు.. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్స్ ఆధ్వర్యంలో
# బంగారుపేట పిహెచ్ సిలో క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రారంభం

**-వైద్యాధికారి డాక్టర్ శివకృష్ణారెడ్డి**

**పాపమాంబాపురం, చింతగుంట గ్రామాల్లో పింక్ బస్సుల సేవలు**





టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో మంగళవారం వెంకటగిరి మండలం బంగారుపేట పిహెచ్ సి పరిధిలో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ప్రారంభమైనట్టు వైద్యాధికారి డాక్టర్ శివకృష్ణారెడ్డి తెలిపారు. మొదటి రోజు పాపమాంబాపురం, చింతగుంట గ్రామాల్లో స్క్రీనింగ్ నిర్వహించినట్టు వివరించారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు.

పింక్ బస్ క్యాంపులు జరిగే ప్రాంతాలు.....

జులై 3న జంగాలపల్లి, పారవోలు.

జులై 4న పాలంకోట, సోమసానిగుంట.

స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో వైద్యాధికారి డాక్టర్ జీనీత, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ హరిత, డాక్టర్ పద్మావతి, సర్పంచులు టి.మస్తాన్, ఎ.నరేష్, కె.చెంచుప్రసన్నకుమార్, కార్యదర్శులు కోటేశ్వర్, లక్ష్మీ, స్థానిక నాయకులు జగన్నాధం, మునిరత్నం, సూపర్వైజర్ సుశీలమ్మ, సిహెచ్ వోలు పి.హేమలత, అలేఖ్య, స్థానిక వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును బాధితునికి పంపిణీ చేసిన ఎమ్మెల్యే: కలికిరి మురళీమోహన్



పూతలపట్టు జూలై 1 (మనం న్యూస్): ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూర అయిన చెక్కుని మంగళవారం బాధితునికి పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ మురళీమోహన్ చిత్తూరు తన కార్యాలయం నందు బాధితునికి 1,46 వేల 250 రూపాయలు చెక్కును వారికి అందజేశారు పూతలపట్టు బజారు వీధికి చెందిన లోకనాథం గుప్త కు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి చెక్కు మంజూర అయిందని ఆయన తెలిపారు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులో ఉండేలా సీఎం సహాయనిధి ద్వారా పేదలకు ఆర్థిక సాయం అందిస్తుందని ఆయన తెలిపారు ఈ అవకాశం నీ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు అలాంటి బాధితులు ఎవరైనా ఉంటే తన దృష్టికి తీసుకొస్తే న్యాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పూతలపట్టు తెలుగుదేశం నాయకులు గుంటూరు మురళి మాజీ మండల కన్వీనర్ చంద్రమౌళి కిట్టు చరణ్ లోకనాథం గుప్తా దంపతులు తదితరులు పాల్గొన్నారు

## విష జ్వరాలపై అప్రమత్తంగా ఉండండి ఆరోగ్యాన్ని కాపాడుకోండి: సి హెచ్ ఓ లక్ష్మీనారాయణ



పూతలపట్టు జూలై 1 (మనం న్యూస్): విష జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిహెచ్ఓ లక్ష్మీనారాయణ కొనియాడారు పూతలపట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మంగళవారం విష జ్వరాల పట్ల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం పూతలపట్టు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిహెచ్ఓ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమలు వ్యాప్తిని అరికట్టడానికి తగిన చర్యలు చేపట్టాలన్నారు దోమలు తో మలేరియా థైరాయిడ్ చికెన్ గున్యా కలరా వంటి ప్రాణాంతకమైన వ్యాధులు వస్తాయన్నారు అందరూ దోమతెరలు వాడాలని సాయంత్రం వేళ నందు నిద్రించక మునుపు ఇంటి ఆవరణ నందు వేపాకు పొగ వేసుకోవాలన్నారు మురికి నీళ్లు ఇంటి ఆవరణ నందు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు ఈ విషయాన్ని ఇంటిలోని పెద్దలకు చెప్పి వారికి అవగాహన కల్పించాలని అన్నారు ఇంటి ఆవరణం ఎంత శుభ్రంగా ఉంచుకుంటే అంత ఆరోగ్యంగా ఉంటామన్నారు ఈ జాగ్రత్తలు అందరూ తప్పక పాటించవలసిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆరోగ్య కేంద్రం సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## తిరుపతి జిల్లా లేబర్ డిపార్ట్మెంట్ డిప్యూటీ కమిషనర్ గా ఎన్. సురేష్ కుమార్ బాధ్యతలు



తిరుపతి కలెక్టరేట్, జూలై 01 (మనం న్యూస్) తిరుపతి జిల్లాలో కొత్తగా లేబర్ డిపార్ట్మెంట్ డిప్యూటీ కమిషనర్ (ఫ్యాక్)గా బాధ్యతలు స్వీకరించిన ఎన్. సురేష్ కుమార్, జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ ని కలెక్టర్ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు లేబర్ డిపార్ట్మెంట్ లో కొనసాగుతున్న కార్యక్రమాలు, పాలనాపరమైన అంశాలపై చర్చించారు. కలెక్టర్ సురేష్ కుమార్ కి శుభాకాంక్షలు తెలుపుతూ, సమర్థవంతమైన సేవలందించాలని ఆకాంక్షించారు.

## ఓటేరు పంచాయతీలో ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్ పంపిణీలు

**పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



తిరుపతి రూరల్, జూలై 01 (మనం న్యూస్) రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను అర్హులైన లబ్ధిదారులకు 1వ తేది ఉదయాన్నే సచివాలయం సిబ్బంది ద్వారా పింఛన్లను పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం తిరుపతి రూరల్ ఓటేరు పంచాయతీ నందు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని తనిఖీ చేసి పలువురు లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి కలెక్టర్ లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ జిల్లాలో జూన్ నెలకు సంబంధించి 2,59, 732 మంది పెన్షన్ దారులకు సుమారు 111.45 కోట్ల రూపాయలు పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేనంతగా పెంచిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను పేదలకు మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందిస్తున్నారని కలెక్టర్ లబ్ధిదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ పిడి శోభన్ బాబు, ఎంపిడిఓ రామచంద్ర, సచివాలయం సిబ్బంది, రాజకీయ నాయకులు, తదితర అధికారులు పాల్గొన్నారు.



## తుమ్మలగుంటలో ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ

తిరుపతి రూరల్, జూలై 01 (మనం న్యూస్) తిరుపతి రూరల్ మండలం, తుమ్మలగుంట గ్రామ పంచాయతీ నందు జులై 1న యన్టిఆర్ భరోస సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పంచాయతీ అధికారులు, తెలుగుదేశం పార్టీ, కూటమి నాయకులు బాధ్యతగా నిర్వహించి పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెదేపా రాష్ట్ర వాణిజ్య విభాగం ఆర్గనైజింగ్ సెక్రెటరీ బిరుదాల. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం ద్వారా నిరుపేద వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు అండగా నిలవడం తెలుగుదేశం పార్టీకే సాధ్యమని ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనటం సంతోషంగా ఉందని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలంతా కూటమివైపే ఉన్నారని పేదల పక్షాన నిలుస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలంతా మద్దతుగా నిలుస్తున్నారని తెలిపారు. తుమ్మలగుంట గ్రామ పంచాయతీ పరిధిలోని పెన్షన్ లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి ఉదయం 6.30 గంటల నుంచి పెన్షన్ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. పెన్షన్ పొందిన ప్రతి లబ్ధిదారులు కూటమి ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే నాని లను, నిండు మనసుతో ఆశీర్వదిస్తున్నారని బిరుదాల భాస్కర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి వెంకటేశ్వర్లు, కూటమి నాయకులు యోగానంద రెడ్డి, కిషోర్, మహేష్, వినయ్, విజయ్, పాతిమూన్, ఓ. కేశవులుశెట్టి, మాజీ యంపిటిసి ఎస్.సరస్వతి, జి సుబ్రహ్మణ్యం, పి.జయచంద్రారెడ్డి, ఎస్ వెంకటేష్ నాయుడు, మనోహర్, టి.లక్ష్మీ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి చెత్త సేకరణ కార్యక్రమం



వెదురుకుప్పం. మనం న్యూస్ జూలై 1: వెదురుకుప్పం మండలంలోని సంతబైలు పంచాయితీలో జరుగుతున్న ఇంటింటికీ చెత్త సేకరణ కార్యక్రమంను మండల పరిషత్ అభివృద్ధి అధికారి పురుషోత్తం, తనిఖీ చేయడం జరిగింది. ఈ సంధర్భంగా ఎంపీడీవో పురుషోత్తం మాట్లాడుతూ మండలం లోని కొన్ని పంచాయితీలను ఐవిఆర్ఎస్ పంచాయితీలుగా ఎంపిక చేసి వాటి పరిధిలో నిత్యం జరుగుతున్న ఇంటింటికీ చెత్త సేకరణ కార్యక్రమంను పరిశీలించడం జరుగుతోంధని తెలియజేసారు. పారిశుధ్యం, ఇంటింటికీ చెత్త సేకరణ, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ క్లీనింగ్, క్లోరినేషన్, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకుల దగ్గర పారిశుధ్య నిర్వహణ, చాలా రోజులుగా పట్టించుకోకుండా వదిలేసిన పాత వ్యర్థాలను తొలగించడం వంటి కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించవలసిందిగా పంచాయతీ కార్యదర్శికి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఆ తర్వాత ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమ%శీ%లో పాల్గొని, పంచాయతీ కార్యదర్శులకి, సచివాలయ సిబ్బందికి పింఛన్ పంపిణీని సజావుగా నిర్వహించవలసిందిగా ఆదేశించడమైనది. ఈ కార్యక్రమ%శీ%లో పంచాయతీ కార్యదర్శి ఉమా శంకర్, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంధి, హరిత రాయబారులు పాల్గొనడం జరిగింది.

## శివయ్యను దర్శించిన తుడా చైర్మన్



శ్రీకాళహస్తి జూలై 1 మనం న్యూస్: శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లను తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం చేయించారు అనంతరం మృత్యుంజయ స్వామి ఆలయం వద్ద వేద పండితులతో ఆశీర్వచనం పలికి స్వామి అమ్మ వాళ్ళ తీర్థప్రసాదాలను అందజేశారు.

## పూతలపట్టు లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

పూతలపట్టు జూలై 1 (మనం న్యూస్): సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చేరువచేసి, ప్రశంస అందుకుంటుందని తెలుగుదేశం పార్టీ నాయకుడు గుంటూరు మురళి మోహన్ కొనియాడారు అందుకే మాది ప్రజల మెచ్చిన మంచి ప్రభుత్వమన్నారు.మంగళవారం పూతలపట్ట మండలంలోని 26 పంచాయతీలో వృద్ధులకు కిడ్నీ బాధితులకు వికలాంగులు వితంతువులు ఒంటరి మహిళలు ఎన్టీఆర్ భరోసా పింఛను కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణ చేయడం జరిగిందన్నారూప్రజా శ్రేయస్సే పరమావధిగా పని చేస్తున్న కూటమి ప్రభుత్వం.., ప్రజలకు అండగా నిలుస్తుందని భరోసానిచ్చార కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఏ ప్రభుత్వం చేయలేని పనులను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు సంయుక్త ఆధ్వర్యంలో కొనసాగడం ఆనందదాయకము అన్నారు.

## జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే పులివర్తి నాని.



తిరుపతి కలెక్టరేట్, జూలై 01 (మనం న్యూస్) చంద్రగిరి నియోజకవర్గం అభివృద్ధి పై పలు అంశాలను ఇద్దరు చర్చించుకున్నారు. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ చంద్రగిరి నియోజకవర్గం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పులివర్తి నాని కి హామీ ఇచ్చారు.

## వినాయక స్వామివారిని దర్శించుకున్న తిరుపతి దేవస్థానం అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి



కాణిపాకం. చిత్తూరు జిల్లా/ కాణిపాకం మనం న్యూస్ జులై 1: చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం శ్రీ కాణిపాక వినాయక స్వామివారిని మంగళవారం తిరుమల తిరుపతి దేవస్థానం అదనపు ఈ.వో సిహెచ్ వెంకయ్య చౌదరి, కుటుంబ సమేతంగా స్వామివారి దర్శించుకున్నారు. వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని దేవస్థానం ఈవో పెంచల కిషోర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో సాగర్ బాబు, సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు తదితరులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనలో వివిధ శాఖల అధికారులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలి



**ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**

**ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయండి**

**జిల్లా అధికారులతో ప్రత్యేక రివ్యూ ఉంటుంది**

**జూలై నెల,2, 3 తేదీలలో కుప్పం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో ముఖ్యమంత్రి పాల్గొంటారు.**

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**ముఖ్యమంత్రి పాల్గొన్న ప్రదేశాలలో నాణ్యమైన విద్యుత్ ఉండేవిధంగా చర్యలు చేపట్టాలిజిల్లా ఎస్పీ**

కుప్పం, జూలై 1 మనం న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూలై నెల,2, 3 తేదీలలో కుప్పం నియోజకవర్గంలో పలుఅభివృద్ధికార్యక్రమాలలో ముఖ్యమంత్రి పాల్గొంటారు వారి కార్యక్రమాలను విజయవంతం చేయాలని, ఎక్కడ ఎలాంటి పొరబాట్లు జరగకుండా కార్యక్రమాలను జాగ్రత్తగా మీ విధులు నిర్వర్తించాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంయుక్తంగా పేర్కొన్నారు మంగళవారం కడ పిడి కార్యాలయం లో ముఖ్యమంత్రి పర్యటన ముందస్తు ఏర్పాట్ల పై జిల్లా ఎస్ పి మణికంఠ చందోలు, జే సి జి. విద్యాధరితో కలసి సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా ఎక్కడ కూడా ఎలాంటి తప్పులు జరగకుండా సంబంధిత అధికారులు విధులు సక్రంగా నిర్వహించాలని తెలిపారు. బహిరంగ సభ నందు వచ్చిన ప్రజలకు త్రాగునీరు, వైద్య సేవలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యటనకు సంబంధించి హెలిప్యాడ్, బహిరంగ సభ, కుప్పం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, ఇంటింటి పర్యటనకు సంబంధించి ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. జూలై నెల రెండో తేదీన బహిరంగ సభలో పాల్గొంటారు.పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తారు. కొత్తగా మంజూరైన పించన్లు పంపిణీ చేస్తారు. వివిధ శాఖల ద్వారా వివిధ పథకాల కోసం బ్యాంకులు మంజూరు చేసిన సబ్బిడీ రుణాలకు సబంధించిన చెక్కులు పంపిణీ చేస్తారు. ఏస్ ఇండస్ట్రీస్, ఈ రాయిస్, ఎస్వీఎఫ్ సోయా బీన్స్ అనే కంపెనీలతో కడా తరపున ఎంవోయూలు కుదుర్చుకుంటారు. వీటిలో ఏస్ ఇండస్ట్రీస్ అనేది పాల ద్వారా మెడిసన్కు సంబంధించిన ఉత్పత్తుల కంపెనీ కాగా, ఎస్వీఎఫ్ సోయా బీన్స్ అనేది సోయా గింజల ద్వారా ఆహార ఉత్పత్తుల కంపెనీ. ఇక ఈ రాయిస్ కంపెనీ ఎలక్ట్రిక్ వాహనాల ఉత్పత్తి కంపెనీ. ఈ కంపెనీ ద్వారా 10 ఎలక్ట్రిక్ ఆటోలను ముఖ్యమంత్రి లబ్ధిదారులకు పంపిణీ చేస్తారు. ప్రత్యేక ప్రతిభావంతులకు ట్రై సైకిళ్లు, సబ్సిడీ మీద అందిస్తున్న ఎలక్ట్రిక్ సైకిళ్లు పంపిణీ చేయనున్నారు. ఎస్ పి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటించనున్న హెలిప్యాడ్, తుంశీ ఏ పి మోడెల్ స్కూల్, తదితర ప్రాంతాలలో పటిష్ఠ బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని, అందుకు తగిన ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఇంటింటి సర్వేలో మంచి ఫ్లడ్ లైట్స్ , పటిష్టమైన భారీ కేడ్లు ఉండే విధంగా చర్యలు చేపట్టాలి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మనం ప్రజల్లోనే ఉందాం.. సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చేరువ చేద్దాం



**కూటమి ప్రభుత్వం చేసే మంచి పనులను ప్రజానికానికి తెలియజేద్దాం**

**ప్రతిపక్షాలు చేసే విమర్శలను తిప్పికొడదాం**

**ఐక్యంగా పనిచేద్దాం**

**2029లో పార్టీని మళ్ళీ గెలిపించుకుందాం..**

**టిడిపి శ్రేణులకు దిశా నిర్దేశం చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ,ఎమ్మెల్యే గురజాల**

టీడీపీ సమన్వయ కమిటీ సమావేశంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సహాయ నిధికి 50 లక్షల ప్రకటించిన ఎంపీ, ఎమ్మెల్యేలు హర్షం వ్యక్తం చేసిన తెలుగు తమ్ముళ్లు చిత్తూరు :మనం ప్రజల్లోనే ఉందాం...కూటమి ప్రభుత్వం చేసే మంచి పనుల గురించి ప్రజలకు తెలియజేద్దాం... , ప్రతిపక్షాలు చేసే విమర్శలను తిప్పికొడదాం..., రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా పార్టీని బలోపేతం చేద్దాం.. ఐక్యంగా పనిచేసి,..2029 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపిని మళ్లీ గెలిపించుకుందాం... మంటూ.... తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలను చైతన్య పరచడంతో పాటు, వారికి దిశా నిర్దేశం చేశారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్...చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇన్చార్జులు, క్లస్టర్ ఇన్చార్జులు, సీనియర్ టీడీపీ నేతల సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు పార్లమెంటు టిడిపి జిల్లా అధ్యక్షుడు సి.ఆర్.రాజన్ , చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ , మాజీ ఎమ్మెల్సీ దొరబాబు , చూడా ఛైర్పర్సన్ కఠారి హేమలత , మాజీ ఎమ్మెల్యే ఏం.యస్ మనోహర్, తెలుగు దేశం పార్టీ నాయకులు చంద్రప్రకాష్, కాజూరి బాలాజీ, కార్పొరేటర్ అశోక్ కుమార్ అబ్జర్వర్లు రాంప్రసాద్ రెడ్డి, శ్రీధర్ వర్మ, సునీల్ కుమార్, తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ కోసం పనిచేసిన తెలుగు తమ్ముళ్లకు బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇన్చార్జులు, క్లస్టర్ ఇన్చార్జులుగా ఎంపిక చేసి.., ఆ వివరాలను షీల్డ్ కవర్లో టీడీపీ అధిష్టానానికి పంపుతున్నట్లు ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే గురజాల పార్టీ నాయకులు, కార్యకర్తలకు తెలియజేశారు. పార్టీ ఆదేశాలే తామందరికి సిరోధార్యమని ఉద్ఘాటించారు. పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ క్రమంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, తాను చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సహాయ నిధికి 50 లక్షలు ఇస్తున్నట్లు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ ప్రకటించారు. అలాగే టిడిపి సీనియర్ నేత చంద్ర ప్రకాష్ చిత్తూరు జిల్లా టిడిపి కార్యకర్తల సహాయనిధికి పది లక్షల రూపాయలను ఇస్తున్నట్లు తెలియజేశారు. దీంతో పార్టీ శ్రేణులంతా హర్ష వ్యక్తం చేశారు. పార్టీ శ్రేణులకు ఏ కష్టం వచ్చినా తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే గురజాల టిడిపి నాయకులు, కార్యకర్తలకు భరోసాని ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే తాము టిడిపి చిత్తూరు జిల్లా కార్యకర్తల సహాయ నిధిని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఇకనుంచి పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ప్రజల్లోనే ఉండి.., రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని కోరి, కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలను ప్రజలకు తెలియజేద్దామంటూ వారు పిలుపునిచ్చారు. అంతేకాకుండా ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన ప్రతి పని గురించి ప్రజలకు తెలియజేద్దామన్నారు. అదే సమయంలో వైకాపా అనుసరిస్తున్న కుట్ర రాజకీయాలను తిప్పి కొట్టడంతో పాటు, ఆ పార్టీ నిజస్వరూపాన్ని జిల్లా ప్రజలకు తెలియజేయాలన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం





**చంద్రగిరి మండల పరిధిలోని ఎం.కొంగరవారిపల్లి పంచాయతీ నడింపల్లి బీసీ కాలనీలో నిర్వహించిన చంద్రగిరి ఎమ్మెల్యే**

**ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్న: ఎమ్మెల్యే పులివర్తి నాని**

చంద్రగిరి, జూలై 1 మనం న్యూస్ : జూలై 1వ తేదీ ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ ను అవ్వ, తాత, వికలాంగులకు ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగా చంద్రగిరి మండలం పరిధిలోని ఎం.కొంగరవారిపల్లి పంచాయతీ, నడింపల్లి గ్రామంలోని బీసీ కాలనీలో అధికారులు,కూటమి పార్టీ, స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ జూలై 1వ తేదీన వృద్ధులు, వికలాంగులు, వితంతువులు కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమం విధిగా కూటమి ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు. దానిలో భాగంగా మంగళవారం నడింపల్లి గ్రామంలోని బీసీ కాలనీలో ఎమ్మెల్యే స్వయంగా వెళ్లి లబ్ధిదారులకు పింఛను పంపిణీ చేసి కాలనీలోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకన్నారు . చంద్రగిరి మండలంలో అధికారుల చొరవతో ఈ కార్యక్రమాన్ని వందశాతం పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. పెన్షన్ దారులు ఇంటి వద్దనే ఉండి పెన్షన్ తీసుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు... చేతల ప్రభుత్వం అని.....

ప్రజల కష్టాలను, సమస్యలు తెలిసినవారు కాబట్టే మా పెద్దాయన నారా చంద్రబాబు నాయుడు ప్రతి నెల క్రమం తప్పకుండా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. కక్షపూరితమైన రాజకీయాలకు తావు లేకుండా చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గూండాలమ్మ జాతర




**తెరతీసి తొలి పూజ చేసిన చిత్తూరు మాజీ ఎమ్మెల్యే సీకే బాబు సతీమణి సీకే లావణ్య**

చిత్తూరు జూలై 1 : చిత్తూరు నగరంలోని కొండమిట్ట టాప్ లైన్ లో వెలసిన శ్రీ గుండాలమ్మ 32 వ జాతర మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో మంగళవారం ఉదయం చిత్తూరు మాజీ ఎమ్మెల్యే సీకే బాబు సతీమణి, కట్టమంచి శ్రీ విశ్వషిరిడి సాయి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ సీకే లావణ్యబాబు అమ్మవారికి ఏర్పాటుచేసిన తెరను తొలగించి జాతరను లాంచనంగా ప్రారంభించారు. అనంతరం ఆమె తొలి పూజ చేశారు. ఈ క్రమంలో పెద్ద ఎత్తున హాజరైన మహిళా భక్తులు అమ్మవారికి అత్యంత ప్రీతికరమైన అంబళ్లను సమర్పించడంతోపాటు, ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా జాతర నిర్వహణ కమిటీ అధ్యక్షులు, ఫిజికల్ డైరెక్టర్ మురుగేషన్ మాట్లాడుతూ .... ప్రతి ఏటా తమ ప్రాంతంలో వెలసిన గూండాలమ్మ జాతరను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. జాతరలో తొలిరోజైన మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు అందులో భాగంగా అమ్మవారికి ఉదయం అంబళ్లు, మధ్యాహ్నం 12 గంటల సాయంత్రం 7 గంటల వరకు కుంభం సమర్పణ కార్యక్రమాలు ఉంటాయన్నారు. సాయంత్రం పిండి దీవెనలతో అమ్మవారి ఆలయ ప్రదక్షణలు ఉంటాయని పేర్కొన్నారు. అదేవిధంగా రెండవ రోజైన బుధవారం ఉదయం 7 గంటలకు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తారని వెల్లడించారు. అదేవిధంగా సాయంత్రం 4 గంటల నుంచి ఓం శక్తి భక్తుల విన్యాసాలు, మంగళ వాయిద్యాలు, బ్యాండు మేళాలు, బాణాసంచా వేడుకలు నడుమ అమ్మవారిని స్థానిక గిరింపేట గంగినేనిచెరువు వరకు ఊరేగించి అక్కడే నిమజ్జోత్సవం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలకు చిత్తూరు నగరంతో పాటు, పరిసర గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. కాగా ఈ కార్యక్రమంలో జాతర నిర్వహణ కమిటీ ప్రతినిధులు రాజశేఖర్, సుబ్రహ్మణ్యం, ఉమాపతి, విజయమ్మ, రాధిక, అనిత, లీలమ్మ, తులశమ్మ, పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తికి పదవీ విరమణ ఉండదు



**అపోలో యూనిర్శిటీ వీసీ డాక్టర్ వినోద్ భట్**

ఉపాధ్యాయ వృత్తికి పదవీ విరమణ ఉండదని, వయస్సు రిత్యా పదవీ విరమణ పొందినా నిరంతర బోధకులుగా, అనితర సాధకులుగా పనిచేస్తూ ఉంటారని చిత్తూరు అపోలో యూనిర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ వినోద్ భట్ అన్నారు. అపోలో యూనిర్శిటీలో సుదీర్ఘ కాలం పనిచేసి పదవీ విరమణ పొందిన అధ్యాపకులు డాక్టర్ కిషోర్ బాబు, డాక్టర్ వేలాదిరెడ్డి, డాక్టర్ పెంచలయ్యలను సోమవారం ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెడికల్ టీచర్లకు రిటైర్‌మెంట్‌తో పనిలేదని, వారి శరీరంలో శక్తి ఉన్నంత వరకు వృత్తిలో కొనసాగుతూ.. ప్రజలకు తమ సేమలు అందిస్తున్నారని చెప్పారు. 92 ఏళ్ళ వయసులో కూడా మెడికల్ వృత్తిని ఫ్యాషన్‌గా కొనసాగిస్తున్నవారు ఉన్నారని చెప్పారు. పదవి విరమణ పొందిన వారు తమ సేవలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజీ డీన్ డాక్టర్ ఆల్ఫ్రెడ్ జె అగస్టిన్, సీవోవో నరేష్ కుమార్ రెడ్డి, జీఎం డాక్టర్ వినోద్ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రంగనాథ్, అసోసియేషన్ డీన్ డాక్టర్ ఉషా సచ్చిదానంద, హ్యూమన్ రిసోర్సెస్ డీజీఎం డాక్టర్ కె.రమేష్‌కుమార్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మీకు అండగా నేనున్నాను....!



**ఎమ్మెల్యే పులివర్తి నాని**

**ఏనుగు బాధితుడు సిద్దయ్య కుటుంబానికి కూటమి ప్రభుత్వం రూ.10 లక్షలు అందజేత**

**ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదరాభిమానాలు మరువలేము - సిద్దయ్య**

**బంధాలను బలపరచిన భాగ్యవంతుడంటూ ఎమ్మెల్యే పులివర్తి నాని పై ప్రశంసలు**

చిన్నగొట్టిగల్లు జూలై 1 మనం న్యూస్: ఈ ఏడాది ఏప్రిల్ 25 శుక్రవారం రోజున చిట్టేచెర్ల పంచాయతీలో దాసరి గూడెంకు చెందిన సిద్దయ్యను బలి తీసుకోవడానికే వచ్చినట్లుగా ఉంది అడవి ఏనుగు.... శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఘంఝరిస్తున్నా ఆ ఏనుగు, జనాలు చూసి మండిపడుతున్నది. సాయంకాల సమయంలో కోపావేశంలో రోడ్డు దాటుతున్న ఏనుగు, అదే సమయానికి సరిగ్గా అక్కడికి చేరుకున్న సిద్దయ్యపై ఏనుగు చేసిన దాడిలో మృతి చెందాడు. కుటుంబానికే ఆధారంగా ఉన్న సిద్దయ్య మృతిని జీర్ణించుకోలేని ఆ కుటుంబీకులుకు, ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. ఆదరణ లేక తల్లడిల్లు పోయిన పరిస్థితులు.... అయితేనేమీ ఆ కుటుంబానికి ఎమ్మెల్యే పులివర్తి నాని తన వంతు రూ.25వేలు ను ఆర్థిక సహాయంగా అందించారు. ప్రభుత్వం ప్రకటించిన 10లక్షల రూపాయలును ఆ కుటుంబీకులకు సకాలంలో అందించడానికి తన వంతు తోడ్పాటు అందించారు. మృతుడు సిద్దయ్య కుటుంబానికి ఆపద్బాంధవుడుగా నిలిచిన ఎమ్మెల్యే పులివర్తి నాని, తాను అందించిన సేవలకు పలువురు చేత మన్ననలు పొందారు. మంగళవారం తిరుపతి డిఎఫ్ కార్యాలయంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని , డీఎఫ్ఓ వివేక్ లు ఆర్థిక సాయాన్ని సిద్దయ్య కుటుంబికులకు అందించారు. ఎమ్మెల్యే పులివర్తి నానికి మేము ఎప్పుడూ రుణపడి ఉంటాం - సిద్దయ్య కుటుంబీకులు ఏనుగు దాడిలో మృతి చెందిన మా తండ్రి సిద్దయ్య మరణంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న మాకు ఎమ్మెల్యే పులివర్తి నాని అండగా నిలిచి అన్ని విధాలుగా ఆదుకున్నారు. మా కుటుంబంలో లక్ష్మీదేవి, రాణి,సిద్దయ్య, సుబ్బలక్ష్మి, సుధాకర్ లైన మేము అందరం కలిసేలా ఒక్కక్కరికి ఆర్థిక సాయం అందించడంతో పాటు మా కుటుంబీకుల బంధాలను బలపరిచిన భాగ్యవంతుండని ఎమ్మెల్యే పులివర్తి నాని కి కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి చిన్నగొట్టిగల్లు మండలాధ్యక్షుడు బెల్లంకొండ మురళి జనసేన నియోజకవర్గ ఇన్చార్జి దేవర మనోహర్ మండల కన్వీనర్ దూది జస్వంత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలను అందించండి..!

**అభివృద్ధి పనులు,సంక్షేమ పథకాల అమలు పై ప్రత్యక్ష పర్యవేక్షణ**

**ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వంశీ**



చిన్నగొట్టిగల్లు జూలై 1 మనం న్యూస్: ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని జిల్లా ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వంశీ సంబంధిత అధికారులు ఆదేశించారు. మంగళవారం ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వంశీ చిన్నగొట్టిగల్లు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లోనూ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలోనూ ప్రత్యక్షంగా పర్యవేక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు గురించి ఆరా తీశారు. తల్లికి వందనం పథకం ద్వారా అందిస్తున్న 13 వేల రూపాయలు ప్రతి విద్యార్థి భవిష్యత్తుకు తోడ్పడుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పుస్తకాలు యూనిఫామ్ బూట్లు సాక్సు ప్రతి విద్యార్థికి అందేలా చూడాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు వాటి ఉపయోగాలపై ఆరా తీశారు. మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఏపిఎం స్వర్ణలత మాట్లాడుతూ మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న వడ్డీ రుణాలను బ్యాంకు లింకేజీల ద్వారా సంఘాలకు అందిస్తున్నట్లు తెలిపారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ సుహాసిని మాట్లాడుతూ పిల్లలకు అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని, ప్రత్యేక బోధనా విధానాన్నిగురించి వివరించారు. డిప్యూటీ ఎంపీడీవో సోమశేఖర్ రెడ్డి గ్రామీణ ప్రాంతాలలో అందిస్తున్న తాగునీరు,అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రజల మన్ననలను పొందేలా సేవలందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ భాగ్యలక్ష్మి, డి టి వాసుదేవ కుమార్ ఆర్.ఐ జానకిరామ్, ప్రిన్సిపల్ నాగరాణి, ఏవో ధనలక్ష్మి వీఆర్వోలు మునిరత్నం మస్తాన్ శివ రాధ సర్వేయర్ రహమ్ తుల్లా తదితరులు పాల్గొన్నారు

# జాతీయ సదస్సుకు తిరుపతి మేయర్‌ను ఆహ్వానించకపోవడం అన్యాయం

**కేంద్ర మంత్రికి ఎంపీ గురుమూర్తి ఫిర్యాదు**

హర్యానాలోని గురుగ్రామ్‌లో ఈ నెల 3, 4 తేదీల్లో "రాజ్యాంగం ప్రజాస్వామ్యం, జాతి నిర్మాణంలో పట్టణ స్థానిక సంస్థల పాత్ర" అనే అంశంపై జాతీయ స్థాయి సదస్సు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి తిరుపతి మేయర్ డాక్టర్ శిరీషను ఆహ్వానించకుండా, డిప్యూటీ మేయర్‌ను నామినేట్ చేస్తూ ప్రభుత్వం జిఓ జారీ చేయడంపై తిరుపతి పార్లమెంటు సభ్యులు డా.మద్దిల గురుమూర్తి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రోటోకాల్ ఉల్లంఘనపై కేంద్ర హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ మంత్రిత్వశాఖా మంత్రి మనోహర్ లాల్ కి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులోని అంశాలు పరిశీలిస్తే ... ఈ సమావేశానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ పరిపాలన శాఖ విడుదల చేసిన జీవో ప్రకారం, తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్‌ను ఈ సదస్సుకు పంపనున్నట్లు పేర్కొనడం, ప్రజా ప్రాతినిధ్య నిబంధనలను ఉల్లంఘించడమేనని ఫిర్యాదులో ఆయన పేర్కొన్నారు."మేయర్‌గా ప్రజలచే నేరుగా ఎన్నికయ్యే వ్యక్తి, నగరానికి పూర్తి ప్రతినిధిగా వ్యవహరించాల్సిన బాధ్యత ఉందన్నారు. అలాంటి అధికారిక హోదా కలిగిన వ్యక్తిని పక్కన పెట్టి డిప్యూటీ మేయర్‌ను ఎంపిక చేయడం సబబు కాదని పేర్కొన్నారు. ఇది కేవలం ప్రోటోకాల్‌ను ఉల్లంఘించడం మాత్రమే కాదు, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ, నిబంధనలను ఉల్లంగించడమేనని ఎంపీ స్పష్టం చేశారు. తిరుపతి మేయర్ డాక్టర్ శిరీషా తిరుపతి నగరపాలక సంస్థకు మొట్టమొదటగా ఎన్నికైన మహిళా మేయర్, ప్రముఖ వైద్యురాలు, బీసీ యాదవ కమ్యూనిటీకి చెందినవారు కావడం విశేషం అని ఆయన తెలిపారు. ఆమె ఎన్నిక, సామాజిక న్యాయం, అలాగే పురుషులతో సమానంగా రాజకీయాల్లో మహిళలు రాణిస్తున్నారనేందుకు నిదర్శనమని ఎంపీ గురుమూర్తి పేర్కొన్నారు. ఈ ఘటనపై కేంద్ర హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ మంత్రిత్వశాఖ తక్షణమే జోక్యం చేసుకొని, తిరుపతి మేయర్‌కు సదస్సుకు తగిన ఆహ్వానం అందేలా చూడాలని, అలాగే భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఎంపీ డిమాండ్ చేశారు.

# వెలుగు స్కూల్ నందు టిబి వ్యాధి గ్రస్తులకు పౌష్టికాహారము కిట్స్ అందచేత



మదనపల్లె, జూలై 1,మనం న్యూస్: ప్రధాన మంత్రి టి. బి. ముక్త్ భారత్ అభియాన్ లక్ష్యం గా కృషి చేస్తున్నామని ఆడిషనల్ డి.ఏం.ఎచ్. ఓ డా రమేష్ బాబు అన్నారు. పి ఎమ్ టి బి ఏ కార్యక్రమం లో భాగంగా వెలుగు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షతన వెలుగు స్కూల్ నందు సంస్థ సెక్రటరీ ఉదయమోహనరెడ్డి 10 మంది టిబి వ్యాధి గ్రస్తులను 6 నెలల పాటు దత్తత తీసుకొని పౌస్టికహారం అ ం ద చే శా ర ు . . . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా అన్నమయ్య జిల్లా ఆడిషనల్ డి.ఏం.ఎచ్.ఓ డా.రమేష్ బాబు, మదనపల్లి టిబి యూనిట్ మెడికల్ ఆఫీసర్ డా.శ్రీధర్ పాల్గొన్నారు..ఈ సందర్భంగా డా రమేష్ బాబు మాట్లాడుతూ జిల్లా లో టిబి తో బాధపడే వారికి పౌష్టికఆహారం అందించేందుకు మరింతమంది దాతలు ముందుకు రావాలని మంగళవారం వెలుగు సంస్థ ముందుకు వచ్చి 10 మంది నిర్ధారిత టిబి పేషంట్ లను దత్తత తీసుకొని 6 నెల ల పాటు పౌస్టిక ఆహారమ్ కిట్లు అందచేయడం ఎంతో సంతోషంగా ఉందని మానవత సేవ చేస్తూ కూడా టిబి పేషంట్ లను అదుకోవడం ద్వారా వారికి భరోసా కల్పించి టిబి నివారణ కు కృషి చేయడానికి ముందుకు వచ్చిన ఉదయ్ మోహన్ రెడ్డికి వైద్య ఆరోగ్య సంస్థ తరపున ధన్యవాదాలు తెలియచేయడం జరుగుతుంది అని తెలిపారు.. డా.శ్రీధర్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం , రాష్ట్ర ప్రభుత్వం టిబి నివారణ కొరకు అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అని , అందులో ప్రధానంగా నిక్ష్యయ పోషణ కింద నిర్ధారిత టిబి పేషంట్ లకు దాతల సహకారము తో పౌస్టిక ఆహారం అందచేయడం జరుగుతుంది అని, టిబి రోగులలో అధ్యధికముగా కటిక పేద వారు , వయోవృద్ధులు , నిరాశ్రయులు , పసికూనలు, గర్భిణి స్త్రీలు ఉన్నారని వీరందరికి టిబి నివారణ కోసం మందులతో పాటు పౌస్టిక ఆహారం అవసరం అని మరింత మంది దాతలు ముందుకు వచ్చి టిబి పేషంట్ లను దత్తత తీసుకొని టిబి రహిత మదనపల్లి కొరకు కృషి చేయాలని పిలుపును ఇస్తూ ఇందుకు పాత్రికేయులు కూడా సహకారం అందివ్వాలని కోరారు. ఈ సందర్భంగా వెలుగు సంస్థ టిబి రోగులకు పట్టణాలలో మరియు గ్రామాలలో అవగాహన కల్పించడానికి టిబి యూనిట్ మదనపల్లి కి డాక్టర్ల చే మైక్ డొనేషన్ గా ఇవ్వడం జరిగింది...... ఈ కార్యక్రమం లో వెలుగు స్కూల్ ప్రిన్సిపల్ లీనాకుమారి ,

## గుర్తు తెలియని వ్యక్తి కి అంత్యక్రియలు

**మాజీ సర్పంచ్ మణి**



కుప్పం జూలై 1 మనం న్యూస్: కుప్ప మున్సిపాలిటీకి సంబంధించి రైల్వే ట్రాక్ సమీపంలో మరణించి పోస్టుమార్టంనిమిత్తంమూడురోజులు కాగా బంధుమిత్రులు ఎవరూరాక పోవడంతో,రైల్వే పోలీస్ రమేష్‌సమాచారంతోడీ కేపల్లిమాజీ సర్పంచ్ మణి తదితరులు మంగళవారం మృతదేహానికి అంతః క్రియలు నిర్వహించడంజరిగింది

## అనధికారిక నిర్మాణాలపై చర్యలు తీసుకోండి.

**కమిషనర్ ఎన్.మౌర్య**



నగరపాలక సంస్థ అనుమతులు లేకుండా నగరంలో నిర్మిస్తున్న భవనాలు, నిర్మాణాలపై చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం నగరంలోని 45 వ వార్డు లోని శివజ్యోతినగర్, ప్రగతి నగర్, అయ్యప్ప కాలని, అంధుల శరణాలయం తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య, అభివృద్ధి పనులను కార్పొరేటర్ అనీష్ రాయల్, వివిధ శాఖల అధికారులతో కమిషనర్ పరిశీలించారు. శివజ్యోతి నగర్ వద్ద వేసిన కొత్త రోడ్డులో వాహనాలు పార్కింగ్ చేయడం, మద్యం సేవిస్తున్నారని, రోడ్లలో గుంతలు ఎక్కువగా ఉన్నాయి పూడ్చాలని ప్రజలు కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పోలీసుల సాయంతో వాహనాలు పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. డ్రైనేజీ కాలువల్లో ఉన్న చెత్తను తొలగించాలని అధికారులను ఆదేశించారు. అనుమతులు లేకుండా నిర్మిస్తున్న నిర్మాణాలను పరిశీలించి నోటీసులు ఇచ్చి తగు చర్యలు తీసుకోవాలని ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ప్రగతి నగర్, అయ్యప్ప కాలనీల్లో రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. బైపాస్ రోడ్డులోని ఓరియన్ హోటల్ నుండి మురుగునీటి కాలువల్లో కలుస్తున్న వ్యర్థాలను అరికట్టి తగు చర్యలు చేపట్టాలని హెల్త్ ఆఫీసర్ ను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ. రమణ, శిల్ప, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ రవి, ఏసీపీ మూర్తి, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, తదితరులు ఉన్నారు.

## వైభవంగా శ్రీ ద్రౌపదీ అర్జున కళ్యాణం




శ్రీకాళహస్తి జూలై 1 మనం న్యూస్: శ్రీకాళహస్తి ఆలయ అనుబంధ ఆలయమైన శ్రీ ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి వార్షిక తిరునాల్లో భాగంగా ఐదవ రోజు శ్రీ ద్రౌపతి అర్జున కళ్యాణం ధర్మరాజు స్వామి ఆలయంలో అతి వైభవముగా ఆలయ వేద పండితులు నిర్వహించారు శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయం నుంచి పట్టు వస్త్రాలను ఆలయ డిప్యూటీఈవో కృష్ణారెడ్డి అందజేశారు పట్టు వస్త్రాలను ద్రౌపతి అర్జున మూర్తి విగ్రహాలకు అలంకరించి ఆలయంలో వేద పండితులు మంత్రోత్సవాల నడుమ ద్రౌపదీ కళ్యాణం అతి రమణీయంగా నిర్వహించారు ద్రౌపతి అర్జున కళ్యాణం తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కళ్యాణం తిలకించారు

## తిరుపతి నగరంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఉదయం 6గంటలకే పెన్షన్ లబ్ధిదారుల ఇంటికి సచివాలయ సిబ్బంది పంపిణీ.



ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీని 8%ష్ట్ర% వార్డ్ సంజయ్ గాంధీ కాలనీలో 01-07-2025తేదీ నా ఉదయం 6గంటలకు ప్రారంభమైంది. తిరుపతి 8వ వార్డులో యూనిట్ ఇన్చార్జ్ రఘురాం, టిడిపి అధ్యక్షులు అవిలేలి ముని యాదవ్, జనసేన పార్టీ అధ్యక్షులు రవి, ప్రధాన కార్యదర్శి %గా%.రమేష్, బూత్ ఇన్చార్జులు %బ%.కృష్ణ,%ఎ%.సురేంద్ర ఆధ్వర్యంలో పెన్షన్ లబ్ధిదారులకు సచివాలయం సిబ్బందితో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ముని యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఉదయం 6గంటలకే పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టి 100% పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేసే విధంగా చర్యలు చేపట్టింది అదే దిశగా ఉదయం 9గంటలకు అంతా పెన్షన్ పంపిణీ పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాము . ఈ కార్యక్రమంలో సచివాలయం అడ్మిన్ సెక్రటరీ భువనగిరి, కేశవులు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న టిడిపి శ్రేణులు**



చిత్తూరు జూలై 1 : చిత్తూరు జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి ఎం మోహన్ రాజ్ జన్మదిన వేడుకలను చిత్తూరు నగరంలో మంగళవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో స్థానిక మిట్టూరులోని ఆంజనేయస్వామి ఆలయ సమావేశ మందిరంలో టిడిపి శ్రేణుల ఆనందోత్సాహాల నడుమ, చిత్తూరు జిల్లా టిడిపి అధ్యక్షులు సిఆర్ రాజన్ సమక్షంలో మోహన్ రాజ్ భారీ కేక్ కట్ చేశారు. అనంతరం కేక్ ను అందరికీ పంచిపెట్టి ఉత్సాహంగా, ఉల్లాసంగా గడిపారు. మధ్యాహ్నం పార్టీ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ సామూహికంగా విందు భోజనాన్ని ఆరగించారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు మోహన్ రాజ్ పార్టీ అభివృద్ధికి చేస్తున్న సేవలను ప్రశంసించారు. కాగా ఈ కార్యక్రమంలో చిత్తూరు రూరల్ మండల టిడిపి నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రఘు శ్యామ్ మాజీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శశిధర్ బాబు, కుమార్ తో పాటు పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు, మోహన్ రాజ్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బృహ ద్వారా వైష్ణవి దేవిగా అమ్మవారు



చౌడేపల్లి జూలై 1 మనం న్యూస్: చౌడేపల్లి మండలం పుదిపట్ల గ్రామంలో గల స్వయంభు వైష్ణవి దేవి ఆలయంలో 6వ రోజున శ్రీ బృహ ద్వారా వైష్ణవి దేవి అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు మంగళవారం గృహ ద్వారా వైష్ణవి దేవిని దర్శించుకున్న వారికి శత్రు స్తంభన శత్రు వశీకరణం భూ గృహ సమస్య పరిష్కారం జరుగును ఉదయమే అమ్మవారికి పాలాభిషేకం చేశారు చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ తీర్థప్రసాదాలు భక్తులకు అందజేశారు ఉభయ దారులుగా మదనపల్లి కు చెందిన భాస్కర్ రెడ్డి రత్నమ్మలుగా వ్యవహరించారు



## చీమనపల్లి గ్రామం నందు నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణం

శాంతిపురం మండలం జూలై 1 మనం న్యూస్: శాంతిపురం మండలం కర్లగట్ట పంచాయతీ చీమనపల్లి గ్రామం నందు మెయిన్ రోడ్ నుండి ఎస్సీ కాలనీ వరకు 1090 మీటర్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో మరియు డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పి ఎస్ మునిరత్నం మండల పార్టీ అధ్యక్షులు విశ్వనాథ నాయుడు పంచాయతీ పార్టీ పెద్దల సహకారంతో 70 లక్షల తో సిసి రోడ్ పనులను మంగళవారం పూజా కార్యక్రమం నిర్వహించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, తూర్పు రాయలసీమ పట్టభద్రులు ఎమ్మెల్సీ, సమన్వయ కమిటీ చైర్మన్, కడ అభివృద్ధి కమిటీ రాజకీయ చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ రాష్ట్ర వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, మండల పార్టీ అధ్యక్షులు విశ్వనాథ నాయుడు, చంద్రశేఖర్, గిరిధర్, రుద్రప్ప మరియు పలువురు కర్లగట్ట పంచాయతీ టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూలై 2న కుప్పం విచ్చేయనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



శాంతిపురం మండలం జూలై 01 మనం న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా జూలై 2 న కుప్పంకు విచ్చేయనున్నారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా జూలై 2న మ 12:30 గం.లకు శాంతిపురం మండలం తుంసి లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ చేరుకుంటారని, అనంతరం మ 12.50 గం.లకు తుంసి లోని ఏపీ మోడల్ స్కూల్ ప్రాంగణం చేరుకుని బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. బహిరంగ సభ వేదిక వద్ద పలు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రారంభోత్సవాల అనంతరం ఎం ఓ యూ లు కుదుర్చుకోవడం, వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్ లు పరిశీలిస్తారన్నారు. బహిరంగ సభ అనంతరం సా. 4.30 గం.లకు శాంతిపురం మండలం తిమ్మరాజుపల్లి చేరుకొని ఇంటింటికి పర్యటించనున్నారని తెలిపారు. తదుపరి సాయంత్రం 7.05 గం.లకు ముఖ్యమంత్రి నివాసం చేరుకును రాత్రి బస చేస్తారన్నారు. కార్యక్రమంలో రెండవ రోజైన జూలై 3 న గురువారం ఉ.10:30 గం.లకు కుప్పం ఏరియా హాస్పిటల్ చేరుకొని టాటా డిజిటల్ నెర్వ్ సెంటర్ ను ప్రారంభించనున్నారని, అనంతరం మ. 12.15 గం.లకు ముఖ్యమంత్రి స్వగృహం చేరుకొని అధికారిక సమీక్షలు నిర్వహించనున్నారని తెలిపారు. కార్యక్రమాలను ముగించుకొని సా 4.10 గం.లకు తుమ్మిసి వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ చేరుకుని బెంగళూరు తిరుగు ప్రయాణం అవుతారని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## మిట్టూరులో తీరిన దాహార్తి



ఆనందంలో గ్రామస్తులు.. చౌడేపల్లి జూలై 1 మనం న్యూస్: మండలంలోని పుధిపట్ల పంచాయతీ మిట్టూరు గ్రామంలో సంవత్సరాల తరబడి త్రాగునీటి సమస్య నెలకొని ఉంది ఈ సమస్యపై గతంలో పాలకులు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వారు పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామస్తులు అన్నారు మంగళవారం గ్రామంలోని మంచినీటి సమస్య తీర్చడం కోసం వేసిన బోరులో సమృద్ధిగా నీరు పడటంతో గ్రామస్తుల్లో ఆనందం నెలకొని ఉంది మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి చొరవతో నియోజకవర్గ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు మిట్టూరులో త్రాగునీరు కోసం బోరువేశారులో సమృద్ధిగా నీరు రావడంతో గ్రామస్తులు వారికి అభినందనలు తెలిపారు ఏళ్ల తరబడి నెలకొని ఉన్న దాహార్తి తీరినందుకు గ్రామస్తుల్లో ఆనంద ఉత్సాహాలు నెలకుని ఉన్నాయి

## మతిస్థిమితం లేని యువతి ఆత్మహత్య.



కలికిరి జూలై 1 మనం న్యూస్ :మతిస్థిమితం లేని యువతి ఆనారోగ్య కారణం తో పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన కలికిరి పట్టణంలో చోటు చేసుకుంది. పోలీసులు కథనం మేరకు కలికిరి మదనపల్లి రోడ్డు లోని జగనన్న కాలనీకి చెందిన ఎర్రయ్య కుమార్తె కందూరి చందన (23) గత కొద్ది నెలలుగా మతిస్థిమితం లేక ఇంట్లో తల్లిదండ్రులు దగ్గరే ఉండేది. మంగళవారం ఉదయం ఐదు గంటల సమయంలో ఇంట్లో నుంచి బయటకు వెళ్లి ఎస్.టి కాలనీ సమీపంలోని బడబల్లవంకలో పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకుంది. యువతి మృతి చెందిన విషయం ఎస్టీ కాలనీ వాసులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న సిఐ రెడ్డి శేఖర్ రెడ్డి తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అప్పటికే యువతి మృతి చెందినట్లు నిర్ధారించికొని, స్థానికులతో యువతి వివరాల పై ఆరా తీశారు. వారు చెప్పిన వివరాల మేరకు మృతురాలు జగనన్న కాలనీకి చెందిన ఎర్రయ్య కుమార్తెగా నిర్ధారించారు. సమాచారం మృతురాలి తల్లిదండ్రులకు అందించి వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## సింగిల్ విండో నూతన చైర్మన్ కు రెడ్డి సంక్షేమ సంఘం సభ్యుల సన్మానం.





కలికిరి జూలై 1 మనం న్యూస్ : కలికిరి మండల సింగిల్ విండో నూతన చైర్మన్ గా ఎన్నికైన నల్లారి చంద్ర కుమార్ రెడ్డి కి రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు పులి సత్యనారాయణ రెడ్డి, లాయర్ రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కలికిరి రెడ్డివారిపల్లి లోని నల్లారి చంద్ర కుమార్ రెడ్డి నివాసంలో మంగళవారం ఆయనకు పుష్పగుచ్చాలు అందించి, పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆయన గతంలో ఎంపీపీ గా చేసిన సేవలను కొనియాడారు. రైతు పక్షపాతి ఐన ఆయన చైర్మన్ గా ఎంపికవడం రైతులకు న్యాయం జరుగుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు మాన్యం సింహం రాజారెడ్డి, కసిరెడ్డి పాల ప్రతాప్ రెడ్డి, కంభంవారిపల్లి రాజారెడ్డి, ఇట్లంవారిపల్లి సత్యనారాయణ రెడ్డి, సుధాకర్ రెడ్డి, తాతిరెడ్డి, పురుషోత్తం రెడ్డి, జనార్ధన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## ప్రజల దాహార్తి తీర్చడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ అడుగులు



చౌడేపల్లి జూలై 1 మనం న్యూస్: చౌడేపల్లి మండలం కాటిపేరి పంచాయతీ లొ పుంగనూరు తెలుగుదేశం ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డిగారి ఆదేశాల మేరకు చౌడేపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డిగారి సూచనల మేరకు కాటిపేరి గ్రామ పంచాయతీ నందు కాటిపేరి ప్రజల దాహార్తిని తీర్చటమే లక్ష్యం గా భావించి కాటిపేరి గ్రామం అధ్యక్షుడు సి. సుబ్రమణ్యం రెడ్డి ఆధ్వర్యంలో కాటిపేరి చెరువు లో బోర్ వేయటం జరిగింది నీళ్లు పుష్కలంగా నీళ్లు రావడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు చల్లా బాబు గారి ఆదేశాలతో గువ్వల రమేష్ రెడ్డి సూచనలతో తొందరగా బోర్ మోటర్ పెట్టి పైప్ లైన్ వేసి నీటిని కాటిపేరి ప్రజలకు అందజేస్తామని కాటి పేరి గ్రామం అధ్యక్షుడు సి. సుబ్రహ్మణ్యం రెడ్డి తెలియజేశారు.

## సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యండి..

### మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు




ఎస్ఆర్ పురం జూలై 01 మనం న్యూస్ . .గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ఆదేశాల మేరకు, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం ఎస్ఆర్ పురం టిడిపి పార్టీ కార్యాలయంలో టిడిపి నాయకులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. టిడిపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి గురించి గ్రామాల్లో విస్తృతంగా తెలియజేయాలన్నారు. ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో బూత్ ఇన్ ఛార్జిలదే కీలక పాత్ర ఉండాలని ..రోజుకు ఒక్కొక్క బూత్ ఇన్ ఛార్జ్ 50 ఇళ్లకు వెళ్లాలి ప్రతి ఇంటి వద్ద 2 నుంచి 3నిమిషాల సమయం కేటాయించాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫీడ్ బ్యాక్ ను యాప్ లో అప్ లోడ్ చేయాలి. పార్టీ ప్రతి ఒక్క అంశాన్ని నిశితంగా పరిశీలిస్తోంది. పాత–కొత్త వారిని కలుపుకుని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు. ఏడాదిలో ఏం చేశాం.. ఏం చేయబోతున్నామనేది ప్రజలకు వివరించాలని అన్నారు. ఇందులో ప్రజల నుంచి వచ్చిన సమస్యలు కూడా పరిష్కారం కావాలిని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నిరంజన్ రెడ్డి, గంధమనేని రాజశేఖర్ నాయుడు, భాస్కర్ నాయుడు, ఎన్. కుమార్ చంద్రబాబు నాయుడు, మోహన్ నాయుడు, మనీ, దశరథ, బాబు నాయుడు,సూరి రెడ్డి, బాలాజీ నాయుడు, పవన్, లోకేష్, జయరాజ్, రామిరెడ్డి, అప్పలరాజు, ఢిల్లీ, పైనేని ధనుంజయ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## పంచలోహాల శిరస్సు ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పాలఏకరి మాజీ చైర్మన్ ఎంబి. కుమార్ రాజా

బంగారుపాలెం జులై 1. మనం న్యూస్: బంగారుపాలెం మండలం మొగిలి పంచాయతీ గాండ్లపల్లి గ్రామంలో మంగళవారం గంగమ్మ పూజ కార్యక్రమం, పంచ లోహాల శిరస్సు ఊరేగింపు కార్యక్రమంలో రాష్ట్ర పాలయకరి మాజీ చైర్మన్ ఎం. బి. కుమార్ రాజా దంపతులతో పాల్గొన్నారు. అమ్మవారి శిరస్సు ఊరేగింపులో పాల్గొన్న కుమార్ రాజా మాట్లాడుతూ, అమ్మవారి దయ గాండ్లపల్లి గ్రామస్తులపై కలగాలని, అమ్మవారి దయతో గ్రామస్తులు అష్టైశ్వర్యాలతో బాగుండాలని తెలియజేశారు. అమ్మవారి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన అమ్మవారి దయతో అందరూ ఆరోగ్యంగా ఉండాలని ప్రతి ఒక్కరికి మేలు జరగాలని ఆయన కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మొగిలి స్థానిక సర్పంచ్ మనోహరి చంద్రశేఖర్ రెడ్డి, మురళి రెడ్డి, నరసింహారెడ్డి, త్యాగరాజులు, మొగిలి పంచాయతీ యూత్ లీడర్ బిస్లరీ కుమార్, త్యాగమూర్తి సోమశేఖర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు

## బి కొత్తకోటలో ఘనంగా జనసేన నేత జన్మదిన వేడుకలు



బి కొత్తకోట జులై 1 మనం:బి కొత్తకోట మండల జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పగడాల ప్రసాద్ రాయల్ గారి జన్మదిన సందర్భంగా స్థానిక బి కొత్తకోట జ్యోతి బస్టాండ్ నందు కేక్ కటింగ్ మరియు అన్నదానం చేయడం జరిగింది ఈ సందర్భంగా బీ కొత్తకోటకు విచ్చేసినటువంటి తంబాలపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ అయినటువంటి శ్రీ పోతుల సాయినాథ్ గారు మరియు బి కొత్తకోట మండల సీనియర్ జనసేన నాయకులు చింతల కిరణ్ రాయల్ గారు మరియు కురబలకోట మండలం నుంచి శెట్టి రాజేష్ గారు మరియు తంబాలపల్లి మండల సీనియర్ నాయకులు ఎద్దుల నరసింహులు గారు మరియు పిటిఎం మండలం మండలాధ్యక్షులు శంకర్ గారు ఉపాధ్యక్షుడు సూరి మరియు బి కొత్తకోట మండల ఉపాధ్యక్షులు అయినటువంటి తిరుమల మనోహర్ రాయులు బి కొత్తకోట మండల సీనియర్ నాయకులు వికటకవి నాగేంద్ర రాయల్ గారు తంబాలపల్లి ఆరు మండలాల జనసైనికులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు

## సిద్దయ్య కుటుంబానికి 10 లక్షలు ఆర్థిక సాయం అందజేత

### జనసేన కూటమి నేతలు ఆధ్వర్యంలో చెక్ పంపిణీ...



చంద్రగిరి జూలై 1 మనం న్యూస్ : తిరుపతి జిల్లాలో చిన్నగొట్టిగల్లు మండలం, దాసరి గూడెం కు చెందిన సిద్దయ్య ఏప్రిల్ 25వ తేది ఏనుగుల దాడిలో మృతి చెందిన విషయం తెలిసిందే.. ఈ విషాద ఘటనపై జనసేన అధినేత, డిప్యూటీ ముఖ్యమంత్రి మరియు అటవీశాఖ మంత్రి పవన్ కళ్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందజేయాలని ప్రకటించారు. ఈమేరకు ఎక్స్ వేదికగా కూడా ట్వీట్ చేశారు. మంగళవారం తిరుపతి ఫారెస్ట్ కార్యాలయంలో అటవీ సంరక్షణ అధికారి వివేక్ ఆధ్వర్యంలో సిద్దయ్య కుటుంబ సభ్యులకు జనసేన, కూటమి ఎమ్మెల్యే రూ.10 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా చంద్రగిరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ దేవర మనోహర్ మాట్లాడారు. డిప్యూటీ సిఎం, అటవీశాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేసామన్నారు. 72 ఏళ్ల ఆర్.సిద్ధయ్య ఏనుగులు దాడిలో దుర్మరణం పాలవడం తీవ్ర బాధాకరం.. ఏనుగుల దాడులు నుంచి ప్రాణ, పంటల నష్టాన్ని అరికట్టేందుకే డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని తెలిపారు. కర్ణాటక ప్రభుత్వంతో చర్చలు జరిపి రాష్ట్రానికి కుంకీ ఏనుగులు తీసుకువచ్చారన్నారు. భవిష్యత్తులో ప్రజలకి వన్యప్రాణుల నుంచి, వన్య ప్రాణులకు ప్రజల నుంచి అవాంఛనీయ పరిస్థితులు రాకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటామని పవన్ కళ్యాణ్ తెలిపారని దేవర మనోహర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు ,ఇంచార్జ్ లు కిషోర్,నాని,రూపేష్, మండల నాయకులు జనసేన సాయి,కిరణ్,దొరబాబు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.




## అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లు, ఒక జెసిబి స్వాధీనం

శ్రీకాళహస్తి జూలై 1 మనం న్యూస్: శ్రీకాళహస్తి పట్టణ సమీపంలోని స్వర్ణముఖి నది పరిసర ప్రాంతాలలో రాత్రిపూట ఇసుక అక్రమ రవాణా చేస్తున్నటువంటి ఒక జెసిబి మూడు ట్రాక్టర్లను శ్రీకాళహస్తి పట్టణ టు టౌన్ సిఐ నాగార్జున రెడ్డి సిబ్బంది గత రాత్రి దాడులు చేసి వాటిని సీజ్ చేయడం జరిగింది. సిజ్ చేసినటువంటి వాహనాలు రెవెన్యూ అధికారులకు పంపి తగిన జరిమానా విధించడం జరుగుతుంది. కాబట్టి ఇసుకను జెసిబి లతో గాని, రాత్రిపూట ట్రాక్టర్లతో గాని అక్రమంగా తరలించిన ఎడల చట్టపరమైనటువంటి చర్యలు తీసుకుంటామని టూ టౌన్ సీఐ నాగార్జున రెడ్డి తెలిపారు

## విశ్వంలో అవుట్ కం బేస్డ్ ఎడ్యుకేషన్ శిక్షణ



కురబలకోట, జూలై 1, మనం న్యూస్: అంగల్లుకు సమీపంలో ఉన్న విశ్వం ఇంజనీరింగ్ కాలేజీ నందు రెండు రోజులు ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం అవుట్ కం బేస్డ్ ఎడ్యుకేషన్ అనే అంశంపై విశ్వం ఐక్యుఏసి టీం ఆర్గనైజ్ చేస్తున్నది. ముఖ్యఅతిథిగా ఇంపోడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ అజయ్ భగవత్ పాల్గొని, విశ్వం ఇంజనీరింగ్ అధ్యాపకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ ద్వారా విద్యా లక్ష్యాల ప్రణాళిక, కోర్స్ అవుట్కముల రూపకల్పన మరియు విద్యార్థుల నైపుణ్యాభివృద్ధిని మాన్యంగా అంచనా వేసే విధానాలపై లోతుగా అవగాహన కలిగించారు. అదేవిధంగా ప్రస్తుత విద్యా విధానంలో విద్యా బోధన పద్ధతులు మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కి దీటుగా ఉపాధ్యాయులు విద్యార్థులకు వివిధ స్థాయిలలో ఉన్న మెలకువలు వాటి వివరణలు అధ్యాపకులకు తెలియజేశారు. ఈ శిక్షణ ఫ్యాకల్టీకి నూతన విద్యా విధానాలపై అవగాహన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం నందు డీన్ ఐ క్యు ఏసి డాక్టర్ బి సురేష్ బాబు మాట్లాడుతూ ఈ విద్యా విధానం ద్వారా విద్యార్థులు కేవలం పుస్తక పఠనం కాకుండా జీవన నైపుణ్యాలు ఉపాధి నైపుణ్యాలు మరియు సామాజిక బాధ్యతగల వ్యక్తులుగా ఎదుగలరని తెలిపారు. ఈ ఓబిఇ విధానం ద్వారా విద్యార్థుల ఉన్నత విద్యా ప్రమాణాలు మెరుగు పరచగలమని విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ డి రమణారెడ్డి తెలియజేశారు. ఈ ఓబిఈ విద్యా విధానం పరీక్షల ద్వారానే కాకుండా ప్రాజెక్టులు ప్రజెంటేషన్లు పీర్ అసెస్మెంట్ లు వంటివి ఉపయోగించి విద్యార్థుల ప్రతిభను విశ్లేషిస్తుందని విశ్వం ఇంజనీరింగ్ మేనేజ్మెంట్ ఎం ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు.

## పింఛన్లతో అవ్వాతాతా మోముల్లో చిందులేసిన చిరునవ్వులు

### లబ్ధిదారుని చెంతకు వెళ్లి పింఛన్ చేర్చిన సర్వేయర్ రహంతుల్లా



నేనెక్కడున్నా నా పింఛన్ చేరుస్తాడు – కూటమి ప్రభుత్వంపై వెల్లువెత్తుతున్న ప్రశంసలు చిన్నగొట్టిగల్లు జూలై 1 మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ సామాజిక భద్రతా పింఛన్ లు ప్రతి నెల ఒకటో తేదీ లబ్ధిదారులుకు చేరుస్తుండడంతో అవ్వ తాతల ముఖాలలో చిరునవ్వుల చిందులు తొక్కిసలాడుతున్నాయి. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సమన్వయంతో అధికారులు లబ్ధిదారులు ఇండ్లకు తామే స్వయంగా వెళ్లి పింఛన్లను ఇస్తుండడంతో కూటమి ప్రభుత్వం పనితీరుపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే తిరుపతి స్విమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యం తో బాధపడుతూ చికిత్స పొందుతున్న తిమ్మారెడ్డి, పింఛన్లను అందుకునే స్థితిలో లేకపోవడంతో, సర్వేయర్ రహమ్ తుల్లా తానే స్వయంగా తన సొంత ఖర్చులు పెట్టుకొని తిరుపతి కి వెళ్లి లబ్ధిదారునికి పింఛన్ అందించాడు .తిమ్మారెడ్డి మాట్లాడుతూ నేను ఎక్కడున్నా నా పింఛన్ నాకు చేరుస్తాడని, చంద్రబాబు నాయుడు పై తనకు ఎంతో నమ్మకం ఉందన్నారు. ప్రజల వద్దకే పాలన చేసిన మహనీయుడని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు.

## డాక్టర్స్ డే రోజున డాక్టర్ సుశీలకు ఘన సన్మానం



పలమనేరు జూలై 1 మనం న్యూస్: డాక్టర్స్ డే అయిన, ఈ రోజున, పలమనేర్ లో, గడచిన 30 సంవత్సరాల నుండి విశిష్ట సేవలు అందిస్తూ... అతి తక్కువ అవుట్ పేషంట్ ఫీజు 30 రూపాయలు మాత్రమే వసూలు చేస్తూ.... ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ ఎస్ సుశీల గారిని, ఈరోజు, పలమనేర్ నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ క్రైమ్ కంట్రోల్ ఫోర్స్ నేషనల్ సెక్రెటరీ పి మధు మోహన్ రావు, నేషనల్ కోఆర్డినేటర్ రాజారెడ్డి ఆధ్వర్యంలో, డాక్టర్ సుశీలకు ఘన సన్మానం చేయడం జరిగింది. మధు మోహన్ రావు మాట్లాడుతూ....వైద్యరంగంలో విశిష్ట సేవలు అందించి మరియు అందిస్తున్న డాక్టర్ సుశీలను సత్కరించడం మేము చేసుకున్న అదృష్టమని, ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ మధుమోహన్రావు రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో భూ సమస్యలను పరిష్కరించాలి సీపీఐ



శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలో భూ సంస్థలు పరిష్కరించాలని సిపిఐ ఆధ్వర్యంలో సంబంధిత తాసిల్దారు భారతమ్మ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ముఖ్య అతిథులుగా సిపిఐ నాయకులు మించల శివకుమార్ రుద్రపాక శ్రీనివాసులు పాల్గొని మాట్లాడుతూ మండలంలో ఎల్ఐసి కాలనీ ఈదులగుంట తొట్టంబేడు బీడీ కాలనీ కాశి కోరి శివనాదపాలెం కారాకొల్లు తదితర గ్రామాలలో ఇంటి స్థలాలు లేక సాగు భూమి లేక నిరుపేదలు నాన్న ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేయడం జరిగింది పేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేసి పక్క గృహానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని కోరారు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు ఇంటి స్థలాల ఇవ్వాలని కోరారు సంబంధిత తాసిల్దార్ మాట్లాడుతూ మండలములో భూ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మాసారపు నరసింహారావు మనీ వెంకటేష్ మోహన్ తదితరులు పాల్గొన్నారు

### పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను

# ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ

**మీ సేవలు చిరస్మరణీయంగా గుర్తుంటాయి.**

**ఎన్నో త్యాగాలు చేసి సుదీర్ఘ కాలం పోలీసు శాఖకు వెలకట్టలేని సేవలందించిన మీకు, మీ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు.**

**శేష జీవితం, మంచి ఆరోగ్యంతో ఆనందంగా గడపాలని కోరుకుంటున్నా: జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు**




రాయచోటి, జులై 01, మనం న్యూస్: జూన్ నెలలో పదవీ విరమణ పొందిన ఐదుగురు పోలీసు అధికారులు, సిబ్బందిని స్థానిక పోలీసు సమావేశ మందిరంలో వారి కుటుంబ సభ్యులు, ఆత్మీయుల సమక్షంలో జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేసి, ఆత్మీయ వీడ్కోలు పలికారు.

పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల వివరాలు:

1. పి. రెడ్డయ్య, ఎస్.ఐ, జిల్లా క్రైమ్ బ్రాంచ్, అన్నమయ్య జిల్లా. 2. పి.శ్రీహరి, ఎస్.ఐ, మహిళా పోలీస్ స్టేషన్, అన్నమయ్య జిల్లా. 3. బి.గణపతి, ఏ.ఎస్.ఐ,1556 మదనపల్లి 1వ పట్టణ పోలీస్ స్టేషన్, అన్నమయ్య జిల్లా. 4. ఎస్. గౌస్ మొహిద్దీన్, ఏ.ఎస్.ఐ 1516 ఆర్మ్ డ్ రిజర్వ్. అన్నమయ్య జిల్లా. 5. ఏ. శంకరయ్య, హెడ్ కానిస్టేబుల్ 368 మన్నూరు పోలీస్ స్టేషన్ అన్నమయ్య జిల్లా.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ.. పోలీసు శాఖలో చేరి 36-41 సంవత్సరాలుగా సమాజానికి సేవ చేయడం అనేది చాలా గొప్ప విషయం. మీరు ఉద్యోగంలో చేరినప్పుడు, అప్పట్లో ఇప్పుడు ఉన్న సౌకర్యాలు ఏమీ కూడా లేవు. రకరకాల ఇబ్బందులు ఉండేవి. ఉద్యోగంలో చేరి సుదీర్ఘకాలం సమాజానికి సేవ చేసి ఉద్యోగంలో మంచి పేరు, ప్రతిష్టలు తెచ్చారు. మీ యొక్క సేవలో ముఖ్య పాత్ర పోషించిన మీ సతీమణులకు కూడా ఈరోజు ప్రత్యేకంగా అభినందనలు..పోలీసు శాఖ లక్ష్యం పట్ల ఇన్ని రోజులు మీ అంకితభావం, కృషి మరియు నిబద్ధతకు, మీకు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మీరు మీ జీవితంలోని కొత్త అధ్యాయాన్ని ప్రారంభించడాన్ని సంతోషిస్తున్నాను,

ఇతర శాఖల ఉద్యోగాలు వేరు, పోలీసు ఉద్యోగం వేరు, కుటుంబ సభ్యులను వదిలి క్రమశిక్షణ, అంకిత భావంతో ఇన్ని రోజులు చట్టాలకు అనుగుణంగా విధులు నిర్వహించారు, మనమంతా ఒకే పోలీసు కుటుంబం అని గుర్తు చేశారు. పోలీసు శాఖలో ప్రజా సేవకే అంకితమై మీ సమయం, శక్తి అన్ని వినియోగించి సుదీర్ఘ కాలంగా సేవలు అందించిన మీకు పోలీసు శాఖ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. విధుల్లో చేరిన నాటి కాలంలో అప్పటి పరిస్థితులను తట్టుకుని కుటుంబానికి దూరంగా ఉంటూ విధులు నిర్వర్తించడం మామూలు విషయం కాదన్నారు. పదవీ విరమణ తరువాత కుటుంబ సభ్యులతో గడుపుతూ ఆరోగ్యంపై దృష్టి సారించాలని సూచించారు.

పదవీ విరమణ తర్వాత కూడా మీరు పోలీసు కుటుంబం లో సభ్యులేనని, ఎలాంటి సమస్య వచ్చినా తమను సంప్రదించాలని సూచించారు. సకాలంలో రిటైర్మెంట్ బెనిఫిట్ లను అందేటట్లు అన్ని చర్యలు తీసుకుంటామని చెప్తూ అందరికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.. ఉద్యోగ విరమణ తర్వాత కూడా మీరు ఆరోగ్యంగా ఉంటూ ఏదో ఒక పనిని ఎంచుకొని మీ యొక్క కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండాలన్నారు.

పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు మాట్లాడుతూ మమ్మల్ని ఘనంగా "ఆత్మీయ వీడ్కోలు" పలకడం, సత్కరించడం మా జీవితంలో ఎన్నటికీ మరువలేమని జిల్లా ఎస్పీ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి అదనపు ఎస్పీ (పరిపాలన) యం. వెంకటాద్రి రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే మదనపల్లి డిఎస్పీ ఎస్.మహేంద్ర రాయచోటి డిఎస్పీ ఎం.ఆర్. కృష్ణమోహన్, ఏ.ఆర్. డిఎస్పీ యం.శ్రీనివాసులు, ఏఎఓ, జె.త్రినాథ సత్యం, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ లు పి.రాజా రమేష్, కె.రాజారెడ్డి, క్రైమ్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ యం.చంద్రశేఖర్, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ యం.తులసీరాం, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు, వి.జె.రామకృష్ణ, యం.పెద్దయ్య, ఎస్ ఐ లు, ఆర్ ఎస్ఐ లు, పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యులు, జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది, పోలీసు సిబ్బంది. మహిళా పోలీసులు, హోంగార్డులు హాజరయ్యారు.

## ఏ పీ బీజేపీ నూతన అధ్యక్షులు శ్రీ పోకల వంశీ నాగేంద్ర మాధవ్ గారిని ఘనంగా సన్మానించి బీజేపీ నేతలు



శ్రీకాళహస్తి, జూలై 01,(మనం న్యూస్): కోలా ఆనంద్ గారు నేతృత్వంలో నూతన అధ్యక్షులను ఘనంగా సన్మానించిన బీజేపీ నేతలు భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన అధ్యక్షులు శ్రీ పోకల వంశీ నాగేంద్ర మాధవ్ గారిని శ్రీకాళహస్తి అసెంబ్లీ పార్టీ నేతలు, కార్యకర్తలు కలసి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ శ్రీ కోలా ఆనంద్ గారు నేతృత్వంలో ఆయనకు ఘనంగా సన్మానించారు. ఈ రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మాధవ్ గారిని ఈ సందర్భంగా ఘనంగా శ్రీకాళహస్తి దేవస్థానం శేషవస్త్రములతో సత్కరించి, దేవస్థాన తీర్థప్రసాదాలు అందించి, ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ ఏపీ బీజేపీ పగ్గాలను సీనియర్ నేత, బిసీ నాయకులు పీ.వీ.ఎన్. మాధవ్ కి అప్పగించారు. ఆయన పార్టీలో విద్యార్థి దశ నుంచి మాధవ్ పనిచేస్తున్నారు. ఆయన 2017 నుంచి 2023 వరకు ఉత్తరాంధ్ర పట్టభద్రులు ఎమ్మెల్సీగా పని చేశారని కోలా ఆనంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ శ్రీ కోలా ఆనంద్, జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, రాష్ట్ర ఓబీసీ సభ్యులు ఎస్వీ రమణ, రాష్ట్ర కిసాన్ మోర్చా సభ్యులు కుప్ప ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, మండల అధ్యక్షులు వేదం కృష్ణయ్య, ఆర్. హరీష్ రెడ్డి, బాగిర్తీ వెంకటేష్, తిరుమలశెట్టి నరేష్, ప్రేమ్ కుమార్ రెడ్డి, యువమోర్చా పట్టణ అధ్యక్షులు తానికొండ్ల భరత్ నాయుడు, ఓబీసీ జిల్లా కార్యదర్శి పెద్దపాలెం రవి ఆచారి, చెందు రాయల్, సురేష్, నాని తదితరులు పాల్గొన్నారు.

# హనుమంత వాహనంపై శ్రీ కల్యాణ వేంకటేశ్వరుడు



చంద్రగిరి, జూలై 1 మనం న్యూస్ : శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో సాక్షాత్కార వైభవోత్సవాలలో భాగంగా జూలై 01వ తేదీ హనుమంత వాహనంపై శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి విహరించి భక్తులను ఆశీర్వదించారు. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం, సహస్రనామార్చన నిర్వహించారు. ఉదయం 11 నుండి 12 గంటల వరకు ఆలయ ముఖ మండపంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు ఊంజల్ సేవ చేపట్టారు. రాత్రి 7 గంటలకు హనుమంత వాహనంపై స్వామివారు ఆలయ మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. అదేవిధంగా జూలై 02న బుధవారం గరుడ వాహనంపై స్వామివారు విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు. జూలై 03న పార్వేట ఉత్సవంజూలై 03వ తేదీన గురువారం ఉదయం 07 %-% 11 గం.ల వరకు ఉత్సవ మూర్తులు పార్వేట మండపానికి వేంచేపు చేస్తా రు. ఉదయం 11.00 %-% 02.00 గం.ల మధ్య పార్వేట ఉత్సవం జరుగనుంది. ఈ సందర్భంగా ఆస్థానం, వైదిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిం చనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపీనాథ్ పాల్గొన్నారు.

# కంగుంది పింఛన్ల పంపిణీలో కార్యక్రమంలో కలెక్టర్





కుప్పం జూలై 1 మనం న్యూస్ :కుప్పం మండలం సంబంధించికంగుంది గ్రామంలో మంగళవారం పింఛన్ల పంపిణీకార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ-కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ కృష్ణ బాబు, రాష్ట్ర కమిషనర్ వీర పాండియన్కలెక్టర్ సుమిత్ కుమార్ కలసి లబ్ధిదారులకు నగదుపంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటనునిలబెట్టుకున్నట్లు తెలిపారుఈ కార్యక్రమంలో సర్పంచ్ సంపూర్ణ ధన శేఖర్, ఎంపిడిఓ,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, యూనిట్ ఇంచార్జి దివాకర్, పార్టీ అధ్యక్షులు షరీఫ్, బూత్ ఇంచార్జి రాజేంద్ర, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సీఎం చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం: మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి



ఎస్ఆర్ పురం జూలై 01 మనం న్యూస్.. ఎస్ఆర్ పురం మండలంలోని మంగళవారం మంగుంట గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేస్తూ. సీఎం చంద్రబాబునాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి చెందుతున్నదని మంగుంట మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి తెలియజేశారు .జూలై ఒకటో తేదీ మంగుంట పంచాయతీలో వృద్ధులకు వికలాంగులకు పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ సామాజిక భద్రతా పింఛన్ లు ప్రతి నెల ఒకటో తేదీ లబ్ధిదారులుకు చేరుస్తుండడంతో అవ్వ తాతల ముఖాలలో చిరునవ్వుల చిందులు తొక్కిసలాడుతున్నాయి. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సమన్వయంతో అధికారులు లబ్ధిదారులు ఇండ్లకు తామే స్వయంగా వెళ్లి పింఛన్లను ఇస్తుండడంతో కూటమి ప్రభుత్వం పనితీరుపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నాడని ప్రజలందరూ చంద్రన్న పాలన తోని రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మారయ్య వెంకటేష్,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## సిటిఎం రైల్వే స్టేషన్ లో రైలు ప్రయాణీకుడు పై గుర్తుతెలియని వ్యక్తుల దాడి

**బాధితుడి పరిస్థితి ఆందోళనకరం**



మదనపల్లె, జూలై 1,మనం న్యూస్: జిల్లాలోని మదనపల్లె మండలం, సిటిఎం రైల్వే స్టేషన్లో రైలు ప్రయాణికుడి పై మంగళవారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. కదిరి రైల్వే ఎస్సై రహీం, మదనపల్లి జిల్లా ఆస్పత్రి అవుట్ పోస్టు పోలీసుల కథనం మేరకు.. అనంతపురం జిల్లా, కళ్యాణ దుర్గానికి చెందిన నరసింహ 53, రైలులో తిరుపతి నుండి అనంతపురంకు ప్రయాణం చేస్తుండగా, మార్గమధ్యంలోని మదనపల్లి మండలం, సిటిఎం రైల్వే స్టేషన్ వద్దకు రైలు రాగానే గుర్తు తెలియని వ్యక్తులు రైలు ప్రయాణికుడు నరసింహ పై మూకుమ్మడిగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. అంతటితో ఆగకుండా రెండవ ప్లాట్ ఫారం రైలు పట్టాలపై పడేసి వెళ్లారు. రైల్వే సిబ్బంది రక్తపు మడుగులో పడివున్న నరసింహ ను గుర్తించి 108 లో చికిత్సల నిమిత్తం హుటా హుటిన మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి వైద్య చికిత్స లు అందించారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉండగా ఘటనపై కేసు దర్యాప్తులో ఉంది.

## జాతీయ సదస్సుకు మేయర్‌ను ఆహ్వానించకపోవడం అన్యాయం

**కేంద్ర మంత్రికి ఎంపీ గురుమూర్తి ఫిర్యాదు**



తిరుపతి జూలై 1 మనం న్యూస్ : హర్యానాలోని గురుగ్రామ్‌లో ఈ నెల 3, 4 తేదీల్లో "రాజ్యాంగం ప్రజాస్వామ్యం, జాతి నిర్మాణంలో పట్టణ స్థానిక సంస్థల పాత్ర" అనే అంశంపై జాతీయ స్థాయి సదస్సు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి తిరుపతి మేయర్ డాక్టర్ శిరీషను ఆహ్వానించకుండా, డిప్యూటీ మేయర్‌ను నామినేట్ చేస్తూ ప్రభుత్వం జిఓ జారీ చేయడంపై తిరుపతి పార్లమెంటు సభ్యులు డా.మద్దిల గురుమూర్తి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రోటోకాల్ ఉల్లంఘనపై కేంద్ర హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ మంత్రిత్వశాఖా మంత్రి మనోహర్ లాల్ కి ఫిర్యాదు చేశారు.

ఈ ఫిర్యాదులోని అంశాలు పరిశీలిస్తే ... ఈ సమావేశానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ పరిపాలన శాఖ విడుదల చేసిన జీవో ప్రకారం, తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్‌ను ఈ సదస్సుకు పంపనున్నట్లు పేర్కొనడం, ప్రజా ప్రాతినిధ్య నిబంధనలను ఉల్లంఘించడమేనని ఫిర్యాదులో ఆయన పేర్కొన్నారు.

మేయర్‌గా ప్రజలచే నేరుగా ఎన్నికయ్యే వ్యక్తి, నగరానికి పూర్తి ప్రతినిధిగా వ్యవహరించాల్సిన బాధ్యత ఉందన్నారు. అలాంటి అధికారిక హోదా కలిగిన వ్యక్తిని పక్కన పెట్టి డిప్యూటీ మేయర్‌ను ఎంపిక చేయడం సబబు కాదని పేర్కొన్నారు. ఇది కేవలం ప్రోటోకాల్‌ను ఉల్లంఘించడం మాత్రమే కాదు, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ, నిబంధనలను ఉల్లంగించడమేనని ఎంపీ స్పష్టం చేశారు. తిరుపతి మేయర్ డాక్టర్ శిరీషా తిరుపతి నగరపాలక సంస్థకు మొట్టమొదటగా ఎన్నికైన మహిళా మేయర్, ప్రముఖ వైద్యురాలు, బీసీ యాదవ కమ్యూనిటీకి చెందినవారు కావడం విశేషం అని ఆయన తెలిపారు. ఆమె ఎన్నిక, సామాజిక న్యాయం, అలాగే పురుషులతో సమానంగా రాజకీయాల్లో మహిళలు రాణిస్తున్నారనేందుకు నిదర్శనమని ఎంపీ గురుమూర్తి పేర్కొన్నారు. ఈ ఘటనపై కేంద్ర హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ మంత్రిత్వశాఖ తక్షణమే జోక్యం చేసుకొని, తిరుపతి మేయర్‌కు సదస్సుకు తగిన ఆహ్వానం అందేలా చూడాలని, అలాగే భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఎంపీ డిమాండ్ చేశారు.

## దేవాలయం నమూనాతో మిలిటరీ హోటల్

**ద్వారం ముందు జయ విజయాలు దేవుళ్ళు, వెంటనే తొలగించాలి**



తిరుపతి జూలై 1 మనం న్యూస్ : శ్రీ వెంకటేశ్వర స్వామి వారి గుడి నమూనాతో హోటల్ ముందు జయ విజయ లను ప్రతిష్టించి అందులో మాంసం తో కూడిన భోజనాలను పెట్టడం హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నాయ ని వెంటనే వాటిని తొలగించాలని సనాతన ధర్మ పరిరక్షణ సమితి అధ్యక్షులు సీనేపల్లి కిరణ్ కుమార్ చేశారు..

రాజమండ్రి హైవే మీద రాయుడు మిలిటరీ హోటల్ అంటూ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నమూనాతో ఒక హోటల్ ని నిర్మించి ఆ హోటల్లో మాంసాహారం సంబంధించినటువంటి విక్రయించడం చాలా బాధాకరం కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి గుడిని నమూనాను తీసుకొని ద్వారం ముందు జయ విజయాలను కూడా ప్రతిష్టించి లోపల మాంసాహారం విక్రయించడం చాలా బాధాకరం దయచేసి టిటిడి అధికారులు ఈ విధంగా ఎవరైనా ధర్మాన్ని అపహాస్యం చేస్తూ ఉంటే ఏమాత్రం ఉపేక్షించకుండా తగు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వెంటనే ఆ హోటల్ని తొలగించాలని ప్రార్థిస్తున్నాం. తిరుపతిలో కూడా వెంకటేశ్వర స్వామిని సనాతన ధర్మాన్ని అపహాస్యం చేస్తూ ఎన్నో సంఘటనలు జరుగుతున్నాయి దయచేసి ఈ విధంగా వెంకటేశ్వర స్వామి వారిని సనాతన ధర్మాన్ని ఎవరైనా అవహేళనగా చూస్తే చర్యలు తప్పవు అని హెచ్చరికలు జారీ చేయాలని హిందూ సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ పరిరక్షణ సమితి అధ్యక్షులు చీనేపల్లి కిరణ్ కుమార్, హిందూ చైతన్య వేదిక కుమారస్వామి, భజరంగ్దళ్ కిరీటి, సాయి, బాలు లు పాల్గొన్నారు

## ఘనంగా మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రంగినేని



## చెంచయ్య నాయుడు గారి జన్మదిన వేడుకలు

శ్రీకాళహస్తి, జూలై 01(మనం న్యూస్): ఈ రోజు రంగినేని చెంచయ్య నాయుడు గారి జన్మదినం సందర్భంగా నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు మధ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనార్థం విచ్చేసిన చెంచయ్య నాయుడు గారికి వేద ఆశీర్వచనం అందించిన పండితులు అనంతరం ఎన్టీఆర్ స్టాచు వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం మరియు ప్రభుత్వ హాస్పిటల్ నందు పండ్ల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొన్న చెంచయ్య నాయుడు గారు, టీడీపీ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన భారీ కేక్కు కట్ చేశారు

## జూలై 1 నుండి సెప్టెంబర్ 30 వరకు ఆర్థిక సమ్మిళితత్వం కోసం విస్తృత ప్రచారం చేయాలి

**1గ్రామపంచాయతీలలో ప్రత్యేక క్యాంపు ల ద్వారా ప్రధానమంత్రి అటల్ పెన్షన్ యోజన వంటి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



రాయచోటి జూలై 01 మనం న్యూస్జూలై 1 నుండి సెప్టెంబర్ 30 వరకు ఆర్థిక సమ్మిళితత్వం కోసం విస్తృత ప్రచారం చేయాలని జిల్లాలోని అన్ని బ్యాంకుల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ వారి ఆధ్వర్యంలో రూపొందించిన ఆర్థిక సమ్మిళితత్వం పై గోడపత్రికను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మంగళవారం సాయంత్రం తన ఛాంబర్ లో ఆవిష్కరించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆధ్వర్యంలో జరగబోయే ప్రచార కార్యక్రమాలను ప్రతి గ్రామ పంచాయితీలో ప్రత్యేక క్యాంపుల ద్వారా ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమ యోజన ప్రధానమంత్రి సురక్ష యోజన అటల్ పెన్షన్ యోజన తదితర పథకాలను ప్రజలందరికీ తెలియజేసేలా చర్యలు తీసుకొని ఆర్థిక సమ్మిళితత్వాన్ని సాధించాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.